# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 160 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 01 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## వర్షంలోనూ తిరుమలకు పోటెత్తిన భక్తులు..

వారాంతం కావడంతో తిరుమలకు పోటెత్తిన భక్తులు

14 కంపార్ట్‌మెంట్లలో దర్శనం కోసం వేచి ఉన్న భక్తజనం

దిత్వా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలను లెక్కచేయని భక్తులు

శనివారం హుండీ ఆదాయం రూ.3.73 కోట్లు




తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ కొనసాగుతోంది. దిత్వా తుపాను ప్రభావంతో తిరుమలలో వర్షాలు కురుస్తున్నా, చలిని సైతం లెక్కచేయకుండా భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులు 14 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు దాదాపు 15 గంటల సమయం పడుతుందని మిగతా..2లో

## విజయవాడలో పెరిగిపోతున్న వాయు కాలుష్యం - నగరానికి మొక్కలే శ్రీరామరక్ష!

విజయవాడలో కాంక్రీట్ భవనాలు తప్ప చెట్లు కనిపించని వైనం

నగరంలో వేడి, కాలుష్య తీవ్రతకు ప్రధాన కారణమిదే



అమరావతి : విజయవాడ నగరంలో ఎటు చూసినా ఎత్తైన భవనాలే. ఎక్కడ చూసినా పచ్చదనం మచ్చుకైనా లేదు. ఏటా ఉష్ణోగ్రతలే కాదు, గాలి కాలుష్యం సైతం విపరీతంగా పెరిగిపోతోంది. జనాభాకు కనీసం ఆక్సిజన్ అందించే చెట్లూ లేవు. ప్రస్తుతానికి పెద్ద సమస్య కాకపోయినప్పటికీ భవిష్యత్తులో మాత్రం తీవ్ర పరిణామాలు తప్పవనేది నిపుణుల హెచ్చరిక. తాడేపల్లి పక్కన వడ్డేశ్వరంలోని కె.ఎల్. వర్సిటీ ప్రాంగణంలో ఎక్కడ ఏ వైపు చూసినా సరే పచ్చదనమే మనకు దర్శనమిస్తోంది. అందుకే చుట్టుపక్కల ఉండే విజయవాడ సహా మిగతా ప్రాంతాలతో పోలిస్తే కనీసం 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఇక్కడ తక్కువగా నమోదవుతాయి. అంతేకాకుండా గాలి కాలుష్యమూ తక్కువగానే ఉండటం గమనార్హం. మిగతా..2లో

## జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం



2

- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు.

పశ్చిమగోదావరి, నవంబరు30 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం

## 'పేదల సేవలో' కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి..

# టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు సూచన


- నిరంతరం ప్రజల్లో ఉండాలని హితవు
- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న టీడీపీ అధినేత
- పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలన్న చంద్రబాబు



అమరావతి : రాజకీయ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే వారే నాయకులుగా రాణిస్తారని ఆయన చెప్పారు. ఈమేరకు పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో పార్టీ నాయకులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలని నేతలకు తెలిపారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం ప్రస్తుతం 25 వేలకు చేరిందని చంద్రబాబు వెల్లడించారు.

## దిత్వా తుపాను ముప్పు... టెలికాం శాఖ ప్రత్యేక చర్యలు

- బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాను
- ఏపీ, తమిళనాడు తీర ప్రాంతాలకు హెచ్చరిక
- తుపాను వేళ టెలికాం సేవలపై కేంద్రం ప్రత్యేక దృష్టి
- తమిళనాడులో ఇప్పటికే ముగ్గురు మృతి, పంటలకు నష్టం
- ఏపీలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాల వైపు దూసుకొస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర టెలికాం శాఖ ముందస్తుగా అప్రమత్తమైంది. తుఫాను సమయంలో టెలికాం నెట్‌వర్క్‌లకు ఎలాంటి అంతరాయం మిగతా..2లో

## దిత్వా తుపాను అధికారులు ప్రతి కాల్ కు స్పందించాలన్న హోంమంత్రి అనిత

దిత్వా తుపానుపై హోంమంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష

5 జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ

లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు

దక్షిణాంధ్రలో భారీ వర్షాలు, బలమైన గాలుల హెచ్చరిక

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం...

# 11 మంది దుర్మరణం



2

- శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన
- కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య
- వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం

## ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో

# సాఫ్ట్‌వేర్ అప్‌డేట్

- ఇండిగో, ఎయిర్?ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థల వద్ద 338 ఏ320 మోడల్ విమానాలు ఉన్నట్లు గుర్తించిన డీజీసీఏ
- ఏ320 మోడల్ విమానాలను గ్రౌండింగ్ చేసి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలని డీజీసీఏ ఆదేశాలు




ఢిల్లీ : దేశీయ విమానయాన సంస్థలు తమ వద్ద ఉన్న ఎయిర్‌బస్ ఏ320 మోడల్ విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేశాయని డీజీసీఏ తెలిపింది. ఇండిగో, ఎయిర్?ఇండియా, ఎయిర్ఇండియా ఎక్స్‌ప్రెస్

## అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు'

# యువత శక్తిపై మోదీ ప్రశంసలు

- మన్ కీ బాత్?లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- పుణె యువత వీడియోను చూడగానే 'చంద్రయాన్-2' గుర్తుకొచ్చిందని వెల్లడి
- హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం



ఢిల్లీ : అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. మిగతా..2లో

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు...

### తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు



2

- తొలి విడత పంచాయతీ ఎన్నికలకు 25 వేలకు పైగా నామినేషన్లు దాఖలు
- 4,236 గ్రామ పంచాయతీలకు కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ
- డిసెంబర్ 11న తొలి దశ పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- మొత్తం మూడు విడతల్లో 12,728 పంచాయతీలకు ఎన్నికలు
- కేంద్ర నిధుల కోసమే ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ

## దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం..

# రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్
- "స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాలలో ఒకటి"గా అభివర్ణించారు
- తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.



మిగతాది 2లో

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖను రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ ను ఆయన "స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాలలో ఒకటి"గా అభివర్ణించారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగించిందని, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ అధిష్టానానికి తెలుసా, లేకుంటే తెలిసి కావాలని మౌనంగా ఉన్నదా అని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని

## కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై

# కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

- ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే నష్టం పెరిగిందని కేటీఆర్ విమర్శ
- బాధిత కుటుంబాలకు రూ. 30 లక్షల చొప్పున సాయం అందించాలని డిమాండ్
- బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా



హైదరాబాద్: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో సుమారు 30 దుకాణాలు పూర్తిగా కాలిపోయి, మిగతా..2లో

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
సోమవారం- 01 - డిసెంబర్ - 2025

మొదటి పేజి తరువాయి

## దిత్వా తుపాను ముప్పు... టెలికాం శాఖ ప్రత్యేక చర్యలు

కలగకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 24ఐ7 పనిచేసేలా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకుంటూ, జిల్లా యంత్రాంగాలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలకు తక్షణ సమాచారం అందించనుంది. అన్ని టెలికాం కంపెనీలు తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించాలని, జనరేటర్లకు అవసరమైన ఇంధనాన్ని, అత్యవసర పవర్ బ్యాకప్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని డాట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అలాగే, ప్రభావితమయ్యే జిల్లాల్లో సహాయక బృందాలను మోహరించాలని సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ కొనసాగేలా అన్ని నెట్‌వర్క్‌లలో ఇంట్రా సర్కిల్ రోమింగ్, సెల్ బ్రాడ్‌కాస్ట్ సేవలను కూడా పరీక్షించినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే ఈ తుపాను ప్రభావంతో తమిళనాడులో వర్ష సంబంధిత ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. డెల్టా జిల్లాల్లో సుమారు 149 పశువులు మృత్యువాత పడగా, 57,000 హెక్టార్ల వ్యవసాయ భూమి దెబ్బతింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిక జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల కోసం క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉన్నాయి.

## జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. నర్సాపురం మండలం పీఎం లంక గ్రామంలో రూ. 12.50 కోట్లతో చేపట్టే నల్లిక్రీక్ పనులకు మంత్రి నిమ్మల ఇవాళ(ఆదివారం) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వంలో శ్రీశైలం ప్లంజ్ పూల్, సైడ్ వాల్ నిర్మాణాలకు రూ.200 కోట్లు, తుంగభద్ర గేట్లకు రూ. 54 కోట్లు, ధవలేశ్వరం బ్యారేజ్‌కు రూ. 150 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న భృతిని రూ. 20 వేలకు పెంచామని వివరించారు. ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీకి అనుగుణంగా రూ 12.50 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. నర్సాపురం తీరంలో నల్లి క్రీక్ తవ్వక పనులు చేపడతామని పేర్కొన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.

### పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటన..

ఈరోజు పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల పర్యటించారు. నరసాపురం మండలం వేములదీవిలో రూ 12.50 కోట్లతో చేపట్టిన నల్లి క్రీక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పుటేరు వీక్షేందుకు పెద్ద బోటు ఎక్కారు మంత్రి నిమ్మల. పరిమితికి మించి ఎక్కువమందిని బోటుపై ఎక్కించడంపై మంత్రి ఫైర్ అయ్యారు. బోటులో సామర్థ్యానికి మించి జనం ఎక్కితే మునిగి పోదా అంటూ అధికారులను ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు.

## వర్షంలోనూ తిరుమలకు పోటెత్తిన భక్తులు..

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న ఒక్కరోజే 79,791 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.3.73 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలు, చల్లని వాతావరణం ఉన్నప్పటికీ భక్తుల విశ్వాసం ముందు ఇవేవీ అడ్డంకిగా నిలవలేదు. గోవింద నామస్మరణతో క్యూలైన్లలో ఓపికగా నిరీక్షిస్తూ భక్తులు తమ భక్తిని చాటుకుంటున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పిస్తూ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## దిత్వా తుపాను అధికారులు ప్రతి కాల్ కు స్పందించాలన్న హోంమంత్రి అనిత

బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోంమంత్రి అనిత సచివాలయంలో ఉన్నతాధికారులు, 5 జిల్లాల కలెక్టర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సహాయం కోసం వచ్చే ప్రతి కాల్‌కు తక్షణమే స్పందించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడటమే లక్ష్యమని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో భాగంగా ఆర్టీజీఎస్ స్టేట్ సెంటర్ నుంచి నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. నేడు (నవంబర్ 30), రేపు (డిసెంబర్ 1) తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. "ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అధికారులను ముందే నియమించాలి. ప్రజల నుంచి కంట్రోల్ రూమ్‌లకు వచ్చే ఒక్క కాల్‌ను కూడా విస్మరించకూడదు" అని అనిత గట్టిగా సూచించారు. బలమైన ఈదురుగాలులకు చెట్లు, హోర్డింగులు కూలే ప్రమాదం ఉన్నందున వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా, తాము అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. మరోవైపు, దక్షిణాంధ్ర జిల్లాల్లో గంటకు 50-70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రభుత్వం ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచింది. ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అధికారుల సూచనలు పాటించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

## కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

దాదాపు కోటి రూపాయల ఆస్తి నష్టం జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం అప్పులు చేసి దుకాణాలు పెట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని విచారం వ్యక్తం చేశారు. అగ్నిమాపక శకటాలు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోకపోవడమే నష్టం పెరగడానికి ప్రధాన కారణమని కేటీఆర్ విమర్శించారు. జగిత్యాల ఫైరింజన్ మరమ్మతులో ఉండటం, వచ్చిన మరో ఇంజన్ పనిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కేటీఆర్ అభినందించారు. నష్టపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించకపోతే, పార్టీ తరపున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం... 11 మంది దుర్మరణం

తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు... తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతకు నామినేషన్ల పర్వం ముగిసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశ ఎన్నికల కోసం సర్పంచ్ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు గాను 25,654 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల చివరి రోజైన శనివారం ఒక్కరోజే 17,940 మంది తమ పత్రాలు సమర్పించడం విశేషం. అటు వార్డు సభ్యుల స్థానాలకు కూడా తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 37,440 వార్డులకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం అధికారులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రికి ప్రకటించే అవకాశం ఉంది. నామినేషన్లపై అభ్యంతరాలను డిసెంబర్ 1న స్వీకరించి, 2వ తేదీన పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 4 చివరి తేదీ. షెడ్యూల్ ప్రకారం తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు, 1,12,242 వార్డులకు మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.3,000 కోట్ల నిధులు 2026 మార్చి 31కి ముగిసిపోనున్న నేపథ్యంలో, రాష్ట్ర కేబినెట్ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై నిర్ణయం

# ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్

మొదటి పేజి తరువాయి



సంస్థల వద్ద 338 ఏ320 మోడల్ విమానాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించింది. వాటిలో 323 విమానాలు సర్వీసులో ఉండగా ఆరు మాత్రం నిర్వహణలో ఉన్నాయని పేర్కొంది. ఎయిరిండియాకు చెందిన 9 విమానాలకు మాత్రం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అవసరం లేదని డీజీసీఏ వివరించింది. ఇండిగో తన వద్ద ఉన్న మొత్తం 200 ఏ320 విమానాల్లోనూ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేసింది. సర్వీసులో ఉన్న 100 విమానాలకు ఎయిరిండియా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేసింది. 23 ఏ320 విమానాలకు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేసింది. సోలార్ రేడియేషన్ కారణంగా ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, సాఫ్ట్‌వేర్‌లో మార్పులు అవసరమని ఎయిర్‌బస్ సూచించింది. దీంతో ఏ320 మోడల్ విమానాలను గ్రౌండింగ్ చేసి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పూర్తిచేయాలని దేశీయ విమానయాన సంస్థలను డీజీసీఏ ఆదేశించింది.

సన్?స్ట్రోక్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు!

ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థను దెబ్బతీశాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని పేర్కొంది. అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు సూచిస్తున్నామని ఎయిర్‌బస్ తెలిపింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 6వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ అవసరమని సూచించింది. ఈ క్రమంలో ఏ320 విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. భారత్‌లోనే 200కు పైగా విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో భారత్‌లోని అన్ని విమాన సంస్థలు ఆ మేరకు చర్యలు చేపట్టాలని పౌర విమానాల నియంత్రణ సంస్థ(డీజీసీఏ) ఆదేశాలు జారీచేసింది. ఎయిర్‌బస్ ప్రకటన నేపథ్యంలో తమ విమాన సర్వీసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపాయి. భారత్‌లో ఇండిగో వద్ద అత్యధిక ఏ320 మోడల్ విమానాలు ఉన్నాయి. ఎయిరిండియా, విస్తారా వంటి ఎయిర్‌లైన్లు కూడా ఈ విమానాలను నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు 300లకు పైగా విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్? పూర్తయ్యిందని డీజీసీఏ వెల్లడించింది. ఆదివారం ఉదయం నాటికి అన్ని ప్రభావిత విమానాలకు అప్‌గ్రేడేషన్ పూర్తవుతుందని పేర్కొంది. ప్రస్తుతానికి ఈ ప్రక్రియ వల్ల విమానాలేవీ రద్దు కాలేదని, కొన్ని మాత్రం గంట నుంచి గంటన్నర ఆలస్యంగా నడుస్తున్నాయని వివరించింది.

గాల్లో ఉండగానే సమస్య!


ఈ ఏడాది అక్టోబర్ 30న మెక్సికోలో కాంకూన్ నుంచి నెవార్క్‌కు జెట్ బ్లూ ఏ320 అనే విమానం గాల్లో ఉండగానే అందులో సాంకేతిక సమస్య తలెత్తింది. విమానం ప్రయాణిస్తోన్న ఎత్తు ఒక్కసారిగా వేల అడుగులు తగ్గిపోయింది. దీంతో అప్రమత్తమైన పైలట్లు వెంటనే దారి మళ్లించారు. టంపాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. దీంతో ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విచారణ చేపట్టింది. సోలార్ రేడియేషన్ వల్లే ఎలివేటర్ అండ్ ఎయిలిరాన్ కంప్యూటర్

# విజయవాడలో పెరిగిపోతున్న వాయు కాలుష్యం - నగరానికి మొక్కలే శ్రీరామరక్ష!

మొదటి పేజి తరువాయి

### కె.ఎల్.వర్సిటీ ప్రాంగణంలో పచ్చదనం

విజయవాడలో ఎన్ని చెట్లున్నాయని 2012లో నగరపాలిక లెక్కించి 1.38 లక్షలుగా ఉన్నట్లు లెక్క తేల్చింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016లో చెట్లను లెక్కించి ఉన్నవే భారీగా తరిగిపోయాయని తేల్చారు. అందుకే విస్తృతంగా మొక్కలు నాటించాలని ప్రణాళికలను రూపొందించారు. నగరంలో ఏటా 20-50 వేల మొక్కలను పెంచాలనేదే ప్రధాన లక్ష్యం. ఈ ప్రక్రియ రెండేళ్లు బాగానే నడిచింది. కాలువల వెంట వేలల్లో మొక్కలను నాటించారు. ముఖ్యంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విరివిగా నాటించారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు మొక్కలను అందజేశారు. అంతేకాకుండా ఇంటికో మొక్క నాటాలని అవగాహనను అందరిలో కల్పించారు. కానీ వైఎస్సార్సీపీ హయాంలో పూర్తిగా దీనిని పక్కన పెట్టేశారు. మూడో అత్యధిక జనసాంద్రత: ప్రపంచంలోనే



అత్యధిక జనసాంద్రత నగరాల జాబితాలో 2016లోనే విజయవాడ మూడో స్థానానికి చేరింది. ఒక చదరపు కిలోమీటర్‌కు ఢాకా (బంగ్లాదేశ్) 44,100 మంది, హైదరాబాద్ (పాకిస్థాన్) 41,200 మందితో 1, 2 స్థానాల్లో ఉండగా విజయవాడ 31,200 మందితో మూడో స్థానంలో నిలిచింది. డెమోగ్రాఫియా సంస్థ (అమెరికా) ప్రపంచంలో ఐదు లక్షల జనాభా దాటిన నగరాలపై చేసిన అధ్యయన పలు వివరాలను సేకరించింది. విజయవాడ నగరంలో 15 లక్షల జనాభా ఉంటే కేవలం లక్ష చెట్లు మాత్రమే ఉన్నాయి. అంటే ఆక్సిజన్ కొరత ఏ స్థాయిలో ఉందో దీని ప్రకారం తేటతెల్లమవుతుంది. నగరానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు, కొండపై ఉండే చెట్లతో మనుగడ సాఫీగా సాగిపోతోంది. చెట్ల పెరుగుదలకు హెలికాప్టర్?తో విత్తనాలు: 1987లో జంధ్యాల శంకర్ మేయర్‌గా ఉన్నప్పుడు కొండలపై చెట్లు పెరగడానికి హెలికాప్టర్‌తో విత్తనాలను చల్లించారు. నేటికి చాలా చెట్లు అప్పటివే కావడం గమనార్హం. ప్రతి ఏటా 20-50 వేల మొక్కలు పెంచాలనే ప్రతిపాదనను నగరపాలిక మళ్లీ ఆరంభించాలి. విజయవాడ బెంజిసర్కిల్ పైవంతెన నిర్మాణ సమయంలో వేల చెట్లను తొలగించారు. ఆ కొరత తీర్చేలా ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడాలి. దీనికితోడు ప్రతి ఏడాది వేసవిలో నమోదయ్యే 40-45 డిగ్రీల తీవ్రమైన ఎండలకు చెట్లు లేకపోవడమే ప్రధాన కారణంగా భావించవచ్చు. బెజవాడలో ఎండ కంటే వేడి గాలుల తీవ్రత రెండు డిగ్రీలు అధికంగా ఉంటుంది. చెట్ల లేమి, గాలిలో తేమ శాతం అసమతుల్యతే కారణంగా భావించవచ్చు.

# అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు'- యువత శక్తిపై మోదీ ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్‌కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్‌వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్-2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్-2 వైఫల్యం తర్వాతే చంద్రయాన్-3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.

'ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది'

'2019 సంవత్సరంలో చంద్రయాన్-2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ ల్యాండర్‌తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్-3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్-3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్‌కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు.

ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం

'హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

### ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ

'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్ఎస్ మాహీ నౌకను భారత నేవీకి అందించాం. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఏపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు



ఆతిథ్యమిచ్చే బిడ్‌ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు.

'వందేమాతరం'తో స్వాతంత్ర్య కాంక్ష రగిలింది

జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని తెలిపారు. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు.

# దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం.. రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

మొదటి పేజి తరువాయి



కేటీఆర్ అన్నారు. ఈ అవినీతి విధానం కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని కేటీఆర్ తన లేఖలో వివరించారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన మరియు దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు. అయితే, కొత్త కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి (సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం) విలువలో కేవలం 30% మాత్రమే చెల్లిస్తే చాలు అని ఆయన ఆరోపించారు. ప్రస్తుత మార్కెట్ ధరలు చాలా రెట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజాలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తుందని కేటీఆర్ లెక్కలు ఆరోపించారు.

ఉచిత పథకాలతో తెలుగు రాష్ట్రాలకు ఇప్పుడు తెలిసొస్తోంది.. ఆర్బీఐ మాజీ గవర్నర్ సంచలన వ్యాఖ్యలు

వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై కూడా కేటీఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత తొందరపాటుతో కూడిన ప్రక్రియలో పారదర్శకతలేదని, కేవలం డబ్బులు దండుకోవాలని మాత్రం వలననే సరైన విచారణ లేకుండానే ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క తొందరపాటుతనం, ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతుందని కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్‌లో దారుణం.. నర్సరీ విద్యార్థిని కాళ్ళ కిందేసి తొక్కిన స్కూల్ ఆయా

ఔటర్ రింగ్ రోడ్ వెలుపలికి కాలుష్య పరిశ్రమలను తరలించాలనే ఈ విధానం యొక్క లక్ష్యం పేరు చెప్పి తప్పుడు దారిలో లక్షల కోట్ల తెలంగాణ సంపదను దోచుకునేందుకు పక్కా ప్లాన్ కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది అన్నారు. పరిశ్రమల తరలింపు ప్రధాన లక్ష్యం అయితే, ఇది మొత్తం పరిశ్రమలకు ఒక పాలసీ నిర్ణయంగా కాకుండా పూర్తి స్వచ్ఛందంగా నచ్చిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలనడం, ఒక్కొక్క దరఖాస్తు వారీగా ప్రత్యేకంగా ప్రభుత్వం భూముల ట్రాన్స్ఫర్ కి ఆమోదం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం, ప్రస్తుతం ఉన్న పరిశ్రమల తరలింపుకు ఎలాంటి గడవు నిర్ధారించకపోవడం, అసలు పరిశ్రమలు తరలి వెళ్తాయా లేదా అన్న అంశాన్ని ప్రకటించకపోవడం వంటి అనేక లోపభూయిష్ఠమైన పాలసీని కేవలం డబ్బులు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా తీసుకువచ్చిందన్నారు. తరలించాలనుకునే పరిశ్రమలకు ప్రత్యామ్నాయ స్థలాలను ఈ విధానం గుర్తించలేదని, ఈ భూముల ట్రాన్స్ఫర్ వలన కలిగి ఆవరణ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం వంటి లోపాలు పాలసీలో ఉన్నాయని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. దీనివల్ల నగరంలో కొత్త పారిశ్రామికాభివృద్ధికి బదులుగా, పాత పారిశ్రామిక యూనిట్ల స్థానంలో ఆకాశహర్మ్యాలు మరియు వాణిజ్య సముదాయాలు పెరిగే అవకాశం ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

సర్పంచ్ ఏకగ్రీవాలపై మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

ఈ విధానం "కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు, పలుకుబడి గల రియల్ ఎస్టేట్ గ్రూపులు మరియు ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలకు, కుటుంబంలోని వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే విధంగా రూపొందించబడింది. వీరందరికీ నామమాత్రపు ధరకి రాజధాని నగరంలోని అత్యంత విలువైన భూములను పొందడానికి రూపొందించిన పాలసీ అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పెద్దలు అవినీతి కోసం డబ్బుల కట్టల కోసం తీసుకువచ్చిన ఈ పాలసీ ముమ్మాటికి తెలంగాణ ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేయడమే అన్నారు. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని ప్రస్తావించిన కేటీఆర్, తమ ప్రభుత్వం భూ వినియోగ మార్పిడికి పారిశ్రామిక యూనిట్లు విలువలో 100 నుండి 200 శాతం చెల్లించాలని కఠినమైన నిబంధనలను అమలు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు సరైన పరిహారం అందేలా చూసుకుందని వివరించారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనలు తొలగించి, తెలంగాణను "కాంగ్రెస్ పార్టీకి మరియు కాంగ్రెస్ పార్టీ నేతల అనుచరులకు ఏటీఎం"గా మార్చేశారని, తద్వారా ప్రజా సంపదను దోచుకోవడానికి ఈ పాలసీని రూపొందించారని కేటీఆర్ ఆరోపించారు. చివరిగా, కేటీఆర్ రాహుల్ గాంధీకి రెండు కీలక ప్రశ్నలు సంధించారు. మొదటిది, ఈ పెద్దఎత్తున జరుగుతున్న అక్రమాల గురించి ఇప్పటివరకు తెలియకుంటే కనీసం ఇప్పుడైనా తెలంగాణలో జరుగుతున్న ఐదు లక్షల కోట్ల అవినీతి స్కామ్‌ని అడ్డుకోవాలన్నారు. లేకుంటే దేశ చరిత్రలోనే అతిపెద్ద భారీ భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉంటే తనకు తన పార్టీకి భాగస్వామ్యం ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అనుమతితోనే ఈ ఐదు లక్షల కోట్ల భూకుంభకోణం తెలంగాణలో జరుగుతున్నదని భావించాల్సి ఉంటుందన్నారు. రాహుల్ గాంధీ ఈ అంశంలో ఇప్పటికైనా మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ భారీ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన అవినీతి కోసం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఒప్పుకునేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందన్నారు. తను రాస్తున్న ఈ బహిరంగ లేకకు రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలను కాపాడే విధంగా ఉంటుందా లేదా ప్రజల ఆస్తులను దోచుకుంటున్న తమ పార్టీ నేతలకు అండగా నిలబడేలా మౌనం మాత్రమే సమాధానంగా వస్తుందా అన్నది ప్రజలు గమనిస్తారని కేటీఆర్ తన లేఖన ముగించారు.

# సూక్ష్మ రుణాలు తగ్గుముఖం

హైదరాబాద్: దేశవ్యాప్తంగా సూక్ష్మ రుణాల జారీ మందగిస్తోంది. కొత్త రుణాల మంజూరు తక్కువగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది సెప్టెంబరు నెలాఖరు నాటికి 36 రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 718 జిల్లాల్లో బ్యాంకులు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు (బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు) జారీ చేసిన సూక్ష్మ రుణాల మొత్తం రూ.3,39,510 కోట్లకు దిగివచ్చింది. క్రితం ఏడాది ఇదేకాలం నాటికి ఈ మొత్తం రూ.4,08,049 కోట్లు ఉండటం గమనార్హం. దీంతో పోల్చితే సూక్ష్మరుణాల మొత్తం 16.8 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. బిహార్‌లో అధికంగా..: సూక్ష్మ రుణాల మార్కెట్లో మైక్రోఫైనాన్స్ (ఎన్‌బీఎఫ్‌సీ-ఎంఎఫ్ఐ) సంస్థలు 39.2 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్నాయి. బ్యాంకుల వాటా 31.4 శాతం కాగా, ఎన్‌బీఎఫ్‌సీలకు మిగిలిన వాటా ఉంది. రుణాల జారీలో బిహార్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. తదుపరి స్థానాల్లో తమిళనాడు, ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. సూక్ష్మరుణాల మొత్తం వరుసగా ఆరో త్రైమాసికంలోనూ తగ్గుముఖం పట్టటం గమనార్హం. మైక్రోఫైనాన్స్ సంస్థలకు నిధుల లభ్యత తగ్గిపోవటం దీనికి ప్రధాన కారణమని మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ (ఎంఎఫ్ఐఎన్) సీఈఓ, డైరెక్టర్ డాక్టర్ అలోక్ మిశ్రా అన్నారు. దీనివల్ల దాదాపు 50 లక్షల మంది వినియోగదార్లు సంఘటిత రుణాల జారీ రంగం నుంచి బయటకు వెళ్లిపోయినట్లు అవుతోందని ఆందోళన వెలిబుచ్చారు.

# సంపాదకీయం

## టెంబా టీమ్ దక్షిణాఫ్రికా క్రికెట్‌కు జేజేలు

నేను చదివిన అత్యుత్తమ స్పోర్ట్స్ పుస్తకాలలో ఒకటి జాన్ కార్లిన్ రాసిన 'ప్లేయింగ్ ది ఎనిమీ: నెల్సన్ మండేలా అండ్ ది గేమ్ దట్ మేడ్ ఎ నేషన్'. దక్షిణాఫ్రికా ఆతిథ్యమివ్వడంతో పాటు విజయం సాధించిన చరిత్రాత్మక 'రగ్బీ వరల్డ్ కప్%-%1995' గురించిన విపుల కథనమిది. రగ్బీ అనేది దక్షిణాఫ్రికాలో అమానుష జాతి వివక్షా వ్యవస్థకు కారకులైన జాత్యహంకార, ఆధిపత్యవాద ఆఫ్రికానర్ల(దక్షిణాఫ్రికాలో నివసించే డచ్ మూలాలున్న శ్వేతజాతి సమూహం) ఆట. మనకు నమ్మడానికి కష్టంగా అనిపించే ఓ వ్యక్తి, ఆ ఆటకు అభిమానిగా ఉన్నారు. ఆయన ఎవరో కాదు, నెల్సన్ మండేలా! ఆఫ్రికానర్ల వివక్షాపూరిత పాలనలో దశాబ్దాల పాటు జైలులో మగ్గిపోయిన మండేలా రగ్బీకి ఎలా అభిమాని అయ్యారనే విషయాన్ని కార్లిన్ చాలా సున్నితంగా వివరించారు. జైలు నుంచి విడుదలైన తరువాత దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా మండేలా ఎన్నికయ్యారు. దేశాధ్యక్షుడి హెూదాలో ఆయన శ్వేతజాతీయుల ప్రాబల్యంలో ఉన్న రగ్బీ టీమ్‌కు అనధికారిక చిహ్నం (మస్కట్) అయ్యారు. టీమ్ కెప్టెన్ ఆఫ్రికానర్ అయిన ఫ్రాంకోయిస్ పియెనార్‌తో ఆయన ప్రత్యేక స్నేహ సంబంధాలు నెలకొల్పుకున్నారు. కార్లిన్ పుస్తకం (దీని ఆధారంగా నిర్మించిన 'ఇన్విక్ట్' అనే ఫీచర్ ఫిల్మ్‌లో మండేలాగా మోర్గాన్ ఫ్రీమన్ నటించారు) రగ్బీ ఆటను దాని సామాజిక, రాజకీయ సందర్భంతో చక్కగా మేళవించింది. మహెూన్నత దార్శనిక నేత అయిన నల్లజాతి రాజకీయవేత్త, పక్షపాత రహితంగా ఆలోచించే శ్వేతజాతి క్రీడాకారుల మధ్య సన్నిహిత స్నేహ సంబంధాలు%-% గతంలో పరస్పర విరోధులుగా ఉన్న వేర్వేరు జాతి సమూహాలను ఎలా సమైక్యపరిచాయో సవివరంగా వెల్లడించింది. క్రికెట్ గ్రౌండ్స్‌లో అత్యంత పవిత్రమైనది, ప్రతిష్ఠాత్మకమైనదిగా భావించే 'లార్డ్స్'లో దక్షిణాఫ్రికా జట్టు ఈ ఏడాది 'వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్' (డబ్ల్యూటీసీ)ను గెలుచుకున్న సందర్భంలో కార్లిన్ పుస్తకాన్ని జ్ఞాపకం చేసుకున్నాను. ఈ క్రికెట్ విజయానికి 1995 నాటి రగ్బీ విజయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యం గానీ, సామాజిక ప్రభావం గానీ లేవు. ఇది పూర్తిగా క్రికెట్ విజయం. అయినప్పటికీ ఇది, జాతీయవాద ఆర్భాటాలు, ఉన్మాదాలు లేని క్రికెట్ ప్రేమికులకు ఎల్లెడలా ఎనలేని ఆనందోత్సాహాలను ఇచ్చింది. ఇందుకొక కారణమున్నది. తమను తాము క్రికెట్ ప్రపంచ గొప్ప అగ్రత్రయంగా భావించుకునే ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్‌లు%-% దక్షిణాఫ్రికా క్రికెటర్లు అంతగా గౌరవించదగినవారు కాదని విశ్వసించడం కద్దు. ఈ మూడు దేశాలు వారికి రెండు లేదా మూడు టెస్ట్‌ల సిరీస్ కంటే ఎక్కువ ఇచ్చేవి కావు. దక్షిణాఫ్రికా తన డబ్ల్యూటీసీ విజయాన్ని డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాపై సాధించడం నన్ను ఎంతో ఉద్వేగపరిచింది. అందునా విజేత జట్టుకు నల్లజాతీయుడు అయిన టెంబా బవుమా నేతృత్వం వహించడం నాకు ప్రత్యేకంగా అమితానందాన్ని కల్పించింది. జట్టును విజయానికి నడిపించడంతో పాటు జాతిపరంగా వైవిధ్య నేపథ్యాలు ఉన్న 11 మంది ఆటగాళ్లు విజయానికి పోరాడేలా చేయడంలో బవుమా వ్యవహరించిన తీరు ప్రశంసార్హమైనది. డబ్ల్యూటీసీ ఫైనల్‌ను దాదాపు పూర్తిగా టెలివిజన్‌లో వీక్షించాను. అది టెస్ట్ క్రికెట్ కావడం ఒక కారణమైతే, దక్షిణాఫ్రికా జటిల చరిత్రలో నాకు ఎంతో కాలంగా ఆసక్తి ఉండడం మరొక కారణం. ఎయిడెన్ మార్‌క్రమ్, టెంబా బవుమాలు తమ పరుగుల వేటను జయప్రదంగా పూర్తి చేయడాన్ని చూసిన తరువాత ఎంతో సంతృప్తితో ఆనందంతో భోంచేసి నిద్రపోయాను. ఆ మరుసటి ఉదయం నా ఫోన్‌పై వార్తలు చూసినప్పుడు క్రితం రాత్రి నేను పొందిన ఆనందోత్సాహాల అనుభూతులు ఒక్కసారిగా రోతపుట్టే తీరులో అణగారిపోయాయి.. సౌందర్యపరంగా, రాజకీయంగా అవి ఉల్లంఘనకు గురయ్యాయి. ఈ నా చేదు అనుభవాన్ని మరికొంచెం వివరిస్తాను. డబ్ల్యూటీసీ ఫైనల్‌ను గౌరవించే పేరిట అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఒక వీడియోను సామాజిక మాధ్యమాలలో పెట్టింది. అందులో ప్రధాన పాత్రలు వహించింది టెంబా, ఆయన సహచర ఆటగాళ్లు అనుకుంటున్నారా? కానేకాదు. మరి ఎవరో ఊహించగలరా? జై షా! అవును, ఐసీసీ అధ్యక్షుడు. 45 సెకన్ల ఆ వీడియోలో కన్పించే 23 షాట్‌లలో 11 పూర్తిగా షాను ఒక స్టార్‌గా చూపిస్తున్నవేనని ఒకరు లెక్క వేశారు. క్రికెట్ బ్యాట్‌ను ఎలా పట్టుకోవాలో లేదా 22 గజాల పిచ్‌పై ఎలా బౌలింగ్ చేయాలో జై మహాశయునికి తెలీదు. అయితే ఆయన ఐసీసీ అధ్యక్షుడు కదా. ప్రపంచ క్రికెట్‌ను సమర్థంగా నడిపిస్తున్నది బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి). మరి బీసీసీఐని (తద్వారా ఐసీసీని) అమోఘంగా నడిపిస్తున్నది భారతీయ జనతా పార్టీ. బీజేపీలో (ఆ కారణంగా భారత్‌లో) అత్యంత శక్తిమంతుడైన రెండవ వ్యక్తి జై షా తండ్రి.

# పల్లెకు ప్రాణం పోద్దాం!



పల్లె... దేశానికి బొడ్రాయి వంటిది. దేశ సౌభాగ్యం వెలుగులీనాలంటే పల్లెల ఆరోగ్యం బాగుండాలి. పల్లె పార్లమెంటులు సర్వాధికారాలతో పటిష్ఠం కావాలి. చితికిపోయిన పల్లెలను బాగు చేసుకోవడం మన కర్తవ్యం అవ్వాలి. పల్లె అభివృద్ధిని కేంద్రబిందువుగా చేసుకుని పాలకులు పకడ్బందీగా విధానాలు రూపొందించాలి. ప్రథమ పౌరులైన సర్పంచులు ఇంటికి పెద్దలా గ్రామాన్ని తీర్చిదిద్దే బాధ్యతల్ని చేపట్టాలి. ఇందుకు యువ నాయకత్వం ముందుకు రావాలి. పచ్చటి పల్లెలు ఎండుటాకుల్లా రాలిపోయే స్థితికి ఎందుకొచ్చాయో ఈతరం ఆలోచించగలిగితే గ్రామ స్వరాజ్యాలు వర్ధిల్లుతాయి. మన మూలాలను, పల్లె స్వచ్ఛతను సంస్కృతిని కాపాడే బాధ్యతను యువతరం భుజాలపై వేసుకోవాలి. గ్రామ స్వచ్ఛతను కాపాడుతూ వాటిని మినీ పట్టణాలుగా తీర్చిదిద్దుతూ గ్రామాభివృద్ధికి కంకణధారులై నిలిచే యువ నాయకత్వం సర్పంచులుగా ఎదగాలి. అవినీతితో నిండిపోయిన వ్యవస్థ ప్రక్షాళన జరగాలంటే సామాజిక స్పృహ కలిగిన యువ నాయకత్వం రావాలి. సర్పంచులుగా కొత్తతరం ముందుకు వస్తేనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి. సర్పంచి పదవికి వన్నెతెస్తూ చిత్తశుద్ధి కలగినవారు నాయకులుగా ఎన్నిక కావాలి. మన దేశం గ్రామాలతో నిర్మితమైనది. 2011 లెక్కల ప్రకారం దేశంలో సుమారు 6,40,930 గ్రామాలు ఉన్నాయి. 2021 నాటి గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 13వ్వేలకుపైగా, తెలంగాణలో సుమారు 12వేలకు పైగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటినీ ప్రగతి బాటలో నడిపించగలిగితేనే వికసిత భారతం ఆవిష్కృతం అవుతుంది.

### పాలక వర్గాలదే బాధ్యత

గ్రామాల్లో నిరంతరం పరిశుభ్రతను కాపాడాలి. రోడ్లను ప్రభుత్వ కార్యాలయాలను, ఆరోగ్య కేంద్రాలను, పాఠశాలలను పరిశుభ్రం చేసే వాళ్లు గొప్పసేవకులు. వాళ్లకు ఊరంతా అండగా నిలవాలి. గ్రామ పంచాయతీలకు బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించాలి. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలూ మరిన్ని నిధులు ఇవ్వాలి. ప్రాణాపాయ సమయాల్లో పేదలను తరలించేందుకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలి. మధ్యాహ్న భోజన పథకం, అల్పాహారంలాంటి అత్యవసర సేవలు ఆగకుండా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలన్నింటిని కిందిస్థాయి వరకు అందరికీ అందేలా చూసే బాధ్యత గ్రామ పంచాయతీదే. అన్ని రకాల పథకాలు సక్రమంగా అందేలా సర్పంచి, వార్డు సభ్యులు పర్యవేక్షించాలి. రేషన్‌కార్డుల దగ్గర్నుంచి ఒంటరి మహిళలకు, వృద్ధులకు అందే సాయం వరకు సక్రమంగా అందాలి. రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా అన్ని రకాల సేవలు అర్హులకే అందేలా చూడాలి. చట్టపరమైన రక్షణలు అందరికీ దక్కాలి. స్కూలు బాగోగుల్లో పాలుపంచుకోవడం అన్నది సర్పంచుల పెత్తనంగా కాకుండా పిల్లల సంక్షేమంగా చూడాలి. సర్పంచులు శ్రద్ధవహిస్తే ప్రభుత్వ స్కూళ్లకు పిల్లల సంఖ్య కూడా పెరుగుతుంది. బడికి తగిన మౌలిక వసతులు సమకూర్చేలా ప్రజలను సన్నద్ధం చేసే పని సర్పంచి చేపడితే ఊరంతా కదులుతుంది. గ్రామంలో చెరువే నీటికి ఆధారం. చెరువు నిండా నీరుంటే, భూగర్భ జలమట్టాన్ని పెంచుతుంది. పంటలకు, మంచినీటికి చెరువు ద్వారానే సరఫరా జరుగుతుంది. చెరువుపై ఆధారపడిన వారికి చేపల పెంపకం, దాని నిర్వహణ, వివాదాలకు చోటులేకుండా చూసే బాధ్యత పంచాయతీ చేపట్టాలి. చేపల విత్తనాలను చెరువుల్లో వేయించి మత్స్య సంపద పెరుగుదలకు కృషి చేయాలి. మత్స్యకారులకు అండగా నిలవాలి. ఊర్లోని ఆవాసాల స్థితిగతులు, ఆరోగ్య అనారోగ్య పట్టిక, పంటలు, బడి, గుడి, బావులు, కాలువలు, చెరువులు, చెట్లు, గుట్టలు, పాడిపంటలు, జలసంపద, పశుసంపద అన్నింటిపైనా ప్రత్యక్ష అనుభవం సర్పంచికే ఉంటుంది. గ్రామచరిత్ర, సంస్కృతి, ఊరి వారసత్వ నాగరికతను పరిరక్షించడంతోపాటు రాబోయే తరాలకు అందించే గురుతర బాధ్యతను సర్పంచి, గ్రామ పాలకవర్గం తీసుకోవాలి. తరతరాల గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను సంరక్షించాలి. వృత్తులు, కులాలకు సంబంధించిన కళలు, సంప్రదాయాలు, యక్షగానాలు, జానపదాలు, ఆటపాటల సంరక్షణ సర్పంచిదే. ఐటీ పరిజ్ఞానాన్ని గ్రామాభివృద్ధిలో ఎలా వాడుకోవాలనే దిశగానూ దృష్టి పెట్టాలి. సాంకేతిక అక్షరాస్యతను అందరికీ అందించాలి. సొంతూరి అభివృద్ధికి సాయం చేసే అవకాశాన్ని ఆ ఊరికి చెందిన ప్రతి ఒక్కరికీ కల్పించాలి. గ్రామ రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాలి. కక్షలూ, కార్పణ్యాలు మానుకుని గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరిని కర్తవ్యోన్ముఖులుగా చేసే విశాలదృష్టిని సర్పంచులు, గ్రామ పాలనాధికారులు అలవరుచుకోవాలి. సామాజిక స్పృహ కలిగిన యువ నాయకత్వం మట్టిపై ప్రేమతో రాజకీయాల్లోకి రావాలి. అవినీతిని పారదోలే కొత్తతరం యువత ఇప్పుడు పల్లె భారతానికి చాలా అవసరం.

ఉపాధి కేంద్రంగా గ్రామం


ప్రపంచీకరణతో చేతివృత్తుల వ్యవస్థలు ధ్వంసమై గ్రామీణ భారతం వలసబాట పట్టింది. గ్రామం సగర్వంగా అభివృద్ధి ఆత్మగౌరవంతో నిలిచినప్పుడే దేశం ప్రగతి పథంలో సాగుతుంది. గ్రామాలు అన్ని రంగాల్లో స్వయంసమృద్ధితో నిలిచినప్పుడే వికసిత భారత్ సుసాధ్యం. కొత్తతరం నాయకత్వం గ్రామాలను స్వయంసమృద్ధి ప్రయోగశాలలుగా మార్చాలి. చేతివృత్తులను ఆధునికీకరిస్తే పెద్దయెత్తున సంపదను భారత్ సృష్టించగలదు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పితే ప్రతి గ్రామం ఆర్థిక స్థిరత్వంతో విలసిల్లుతుంది. ఆర్థిక, సామాజిక, శాస్త్ర సాంకేతిక రంగాల నిపుణులతో గ్రామరాజ్యాల పునర్నిర్మాణానికి రూపకల్పనలు చేయాలి. ప్రతి గ్రామం ఉత్పత్తి కేంద్రంగా మారాలి. గ్రామం ఉపాధి కేంద్రంగా మారినప్పుడే నిరుద్యోగ సమస్య పోతుంది. నా గ్రామాన్ని నేను బాగు చేసుకుంటానన్న ప్రమాణం చేసి, దాన్ని తప్పనని చెప్పే స్థిరత్వం, నైతికత, తెగువ, ధైర్యం ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలి. సమాచార విప్లవాన్ని, సెల్‌ఫోన్ల విస్తృతిని గ్రామాభివృద్ధి కోసం వాడాలి. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధివైపు సాగేందుకు సాంకేతిక విప్లవాన్ని వాడుకోవాలి. ప్రస్తుత తరాన్ని నాశనం చేస్తున్న మద్యం, మాదక ద్రవ్యాల పీడను పెరికేసి, అవగాహన పెంచాలి. గ్రామం స్వతంత్రంగా నిలిచి, సుస్థిర అభివృద్ధిని సాధించాలి. గ్రామాభ్యుదయమే ధ్యేయంగా పనిచేసే, గ్రామాన్ని స్వయంసమృద్ధిగా నిలిపే కొత్తతరం నాయకుల కోసం గ్రామం ఎదురు చూస్తోందిప్పుడు!

# ఠాణాలా... చిత్రహింసల కారా? నాలా?



దెబ్బకు దెయ్యమైనా దదుస్తుందంటారు... అఫ్ట్రాల్ నేరగాళ్లు జడవరా అని మన పోలీసుల్లో కొంతమందికి మాచెడ్డ నమ్మకం. ఎవరు నేరగాళ్లో నిర్ధారించి శిక్ష వేయాల్సింది కోర్టులు కదా, లాఠీలతో ఖాకీలే తీర్పులు చెప్పడమేంటి అంటే, అదంతా వాళ్లకు తెలియదు. మనుషులను గొడ్లను బాదినట్లు బాదితేనే సమాజంలో శాంతి భలే భద్రంగా ఉంటుందన్నది కొందరు పోలీసుల ప్రగాఢ విశ్వాసం. పన్నుల రూపంలో సొమ్ములు జమేసి తమకు జీతాలిచ్చే జనమంటే గౌరవం, చట్టాలంటే గాభరా లేని వారి ఒంట్లోని నరనరాల్లోనే కాదు, ఒంటి మీది ఖాకీ దారపోగులన్నింట్లోనూ జీర్ణించుకుపోయిన విషయమది! స్టేషన్‌కు వచ్చినవారిని తన్నడం, ఠాణాలకు లాక్కొచ్చి చావచితక్కొట్టడం అనాగరికమని ఎవరైనా అనబోతే, ముందు వాళ్లకే బడితెపూజ చేసి బయటికి గెంటుతారు! కొట్టి మాట్లాడటం, మాట్లాడుతూ కొట్టడం, కొట్టి నోరు తెరిపించి నేరం ఒప్పించడం, నిజానిజాలు బయటికి రాకుండా నోరు కుట్టేయడానికి కొట్టడం... దేనికైనా సరే, కొట్టడం తమ జన్మహక్కు అనుకునే పోలీసులు మన దేశంలోని ఏ మూలకు వెళ్లినా దుడ్డుకర్రలూ బెల్టులూ పుచ్చుకుని మరీ కనపడుతుంటారు. సంరక్షించాల్సిన చేతులే ఆ విధంగా చిత్రవధలు చేస్తుంటే- భారత రాజ్యాంగమే రక్తమోడుతోంది. అమానవీయమైనదిగా, అసహ్యకరమైనదిగా, నాగరిక సమాజంలో ఆమోదయోగ్యం కానిదిగా సుప్రీంకోర్టు అభివర్ణించిన పోలీసు హింస- మన ప్రజాస్వామ్యం గుండెలపై ఎన్నటికీ మాయని నెత్తుటి గాయమవుతోంది! పోలీసులంటే ప్రజలపై కర్రపెత్తనం చేసేవాళ్లు కాదు... సామాజిక సంస్కర్తలుగా వారు పనిచేయాలన్నది గాంధీజీ హితవచనం. పోలీసులు కేసులను పరిష్కరిస్తే సరిపోదు... ప్రజల గౌరవమర్యాదలను కాపాడాలి, జనం ఆప్యాయతానురాగాలను గెలుచుకోవాలన్నది సర్దార్ పటేల్ స్ఫూర్తిసందేశం. ఖాకీ బట్టలు వేసుకోగానే తామేదో అందరికీ అతీతులమని, తాము ఏం చేసినా చెల్లిపోతుందనుకునే కొంతమందికి ఈ మాటలేవీ చెవికెక్కడం లేదు. అందుకే దేశంలో పోలీసు దాష్టీకాలు, కస్టడీల్లో మరణాలు తగ్గడం లేదు. 2016 నుంచి 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా పోలీసు, జ్యుడీషియల్ కస్టడీల్లో ఉన్నవారిలో 11,650 మంది చనిపోయారు. నిరుడైతే ఇలా 2739 మంది ప్రాణాలు కోల్పోయారని లెక్కతేలింది. ముఖ్యంగా పోలీస్ కస్టడీల్లో సంభవిస్తున్న మరణాల్లో 76శాతానికి కారణం చిత్రహింసలేనని 'నేషనల్ క్యాంపైన్ అగైనెస్ట్ టార్చర్' నివేదికలు నెత్తీనోరూ కొట్టుకుంటున్నాయి. నరకానికి భూమ్మీది బ్రాంచాఫీసులుగా భారతీయ ఠాణాలు అంతర్జాతీయ స్థాయిలో పరువుమాస్తున్నాయి. అవన్నీ కలిసి గ్లోబల్ టార్చర్ ఇండెక్స్‌లో ఇండియాను 'హైరిస్క్' విభాగంలో నిలబెట్టాయి. దేశానికి ఇంత 'మంచి పేరు' సంపాదించిపెట్టినందుకుగానూ రక్షకభట వర్గంలోని యమభటులను పదోన్నతులతో సత్కరించాలో ఏంపాడో! తప్పు చేస్తే కారాగార దండన తప్పదన్న భయముంటే పోలీసుల్లో ఆ కొంతమంది కూడా కట్టుతప్పరు. కానీ, అయినవారైతే చాలు... వాళ్లెన్ని కాని పనులు చేసినా వెనకేసుకురావడం బాగా అలవాటైన మన సమాజంలో ఖాకీ యంత్రాంగానికీ అదే జాడ్యం అంటుకుంది. ఆ రోగమెంతగా పుచ్చిపోయి మానవ హక్కుల పాలిట మహమ్మారిగా తయారైందో తెలుసుకోవాలంటే కొన్ని గణాంకాలను పరిశీలించాలి. 2017-2022 మధ్యలో కస్టోడియల్ మరణాలకు సంబంధించి దేశీయంగా 345 న్యాయవిచారణలు జరిగాయి. 123 మంది అరెస్టయ్యారు. 79 ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. కానీ, ఒక్కరిని కూడా దండించలేదు. ఇక అక్రమ నిర్బంధాలు, చిత్రవధలకు సంబంధించి మానవ హక్కుల ఉల్లంఘన కేసులు 74 నమోదయ్యాయి. వాటిలో మూడింటిలోనే సంబంధిత పోలీసులకు శిక్షలు పడ్డాయి. 'మనం మనం ఒకటే...' అనుకుంటూ జుగుప్సాకర నేరాలకు పాల్పడుతున్న ఖాకీలను కాపాడుకొస్తున్న అవ్యవస్థ మూలంగానే కస్టోడియల్ మరణాలు ఆగడం లేదు. ఇటీవల కాలంలో ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్‌లలో అలాంటి దారుణోదంతాలు వెలుగు చూశాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ కొందరు పోలీసు అధికారుల క్రూరత్వం అవధులు దాటిపోయినట్లు కథనాలు వెలువడ్డాయి. రాజస్థానీ ఠాణాల్లోనైతే గడిచిన ఎనిమిది నెలల్లోనే 11 మంది అభాగ్యులు చనిపోయినట్లు బయటపడింది. దానిపై సుమోటోగా విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు- 'పోలీసు కస్టడీలో హింస, మరణాలు వ్యవస్థకే మచ్చ వంటివి. వాటిని దేశం సహించదు' అని తాజాగా తీవ్రస్వరంతో హెచ్చరించింది. ఖాకీ క్రౌర్యం మానవ గౌరవాన్ని మట్టిపాల్జేసి, వ్యవస్థ మీద జనంలో భయం పుట్టిస్తుందని న్యాయపాలిక గతంలోనూ ఆవేదన వ్యక్తపరచింది. కానీ, సున్నితత్వం కోల్పోయి చిత్రహింసల స్పెషలిస్టులుగా గుర్తింపు పొంది, అందులోనే పైశాచికానందం వెతుక్కుంటున్న కొందరు ఖాకీలకు న్యాయం, ధర్మం ఎందుకు అర్థమవుతాయి? రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ఆదర్శాలను వాళు మన్నిస్తారని ఆశపడటమంటే- ఎడారి ఇసుక నేలల్లో వరి సాగు మొదలుపెట్టడం వంటిదే! నిందితుల కాళ్లూ కీళ్లూ విరగ్గొడితే కానీ, కేసులు పరిష్కారం కావు అన్న అభిప్రాయం దేశవ్యాప్తంగా దాదాపు 55శాతం మంది పోలీసుల్లో ఉన్నట్లు ఇటీవలే ఒక సర్వేలో వెల్లడైంది. అంటే- ఏఐ రోజుల్లోనూ 'దండం దశగుణం భవేత్...' అన్న దగ్గరే వారి ఆలోచనలు ఆగిపోయాయన్న మాట! పోలీసు శిక్షణా కార్యక్రమాలు అలా అఘోరిస్తున్నాయన్న మాట! శాస్త్రీయంగా దర్యాప్తు చేయకుండా, సాక్ష్యాధారాల సేకరణలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోకుండా లాఠీలతోనే కేసులు తేల్చేస్తామనడం ఎంతటి వెనకబాటుతనం? ఇదే అమానుషమైతే- కస్టడీలో అత్యాచారాలు ఇంకా ఘోరమైనవి. 2017-2022 మధ్యకాలంలో అలాంటివి దేశవ్యాప్తంగా 275 వరకు జరిగాయని ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయి. కానీ, బయటికి రానివి... బాధితులను బెదిరించి సమాధికట్టేసిన సత్యాలు ఇంకెన్నో ఉంటాయి. ప్రజల రక్షణ కోసం ఏర్పాటైన యంత్రాంగమే తక్షక రూపం దాల్చి కాటేస్తుంటే బీదాబిక్కీ జనానికి ఇక దిక్కెవరు? పోలీస్ స్టేషన్లలో బతికుండగానే నరకం చూస్తున్న బాధితుల్లో బడుగు బలహీన వర్గాలు, అణగారిన జాతుల వారు ఎక్కువగా ఉంటున్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న రాజ్యాంగ నిర్దేశం ఇలా నేతిబీర చందమవుతుంటే- మనం సంవిధానం రాసుకుని ఎన్నేళ్లు అయితే మాత్రం ఏంటి ఉపయోగం?

# ఒక సీఈవో ఆత్మకథ




సరిగ్గా పదహారేళ్ల క్రితం నవంబరులో ఒకరోజు. వాషింగ్టన్ డీసీలో అప్పటికే పలు వరస సమావేశాలు అయ్యాక అకస్మాత్తుగా ఆమె ఇద్దరు ప్రముఖుల మధ్య నిలబి ఉన్నారు. ఆ ఇద్దరూ ఒకరు భారత ప్రధాని మన్మోహన్ సింగ్ కాగా మరొకరు అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా. ఒబామా ఆమెను అతిథికి పరిచయం చేశారు. 'ఓహ్... ఆమె మావారే' అన్నారు మన్మోహన్. 'నిజమే కానీ, ఆమె మావారు కూడా' అన్నారు ఒబామా. ఆ ఇద్దరు ప్రముఖులూ 'మా మనిషి' అని గర్వంగా చెప్పుకొన్న మహిళ- ఇంద్రా నూయి. అలాంటి సందర్భాన్ని ఎవరు మాత్రం మర్చిపోగలరు? అందుకే అయిదేళ్ల క్రితం తన జీవిత చరిత్ర 'మై లైఫ్ ఇన్ ఫుల్: వర్క్, ఫ్యామిలీ, అండ్ అవర్ ఫ్యూచర్'ను ఆమె ఆ సంఘటనతోనే ప్రారంభించారు. వెనక్కి తిరిగి చూసుకుంటే తన జీవితమంతా ఇలాంటి ద్వంద్వాలతోనే ఉంటుందంటారు నూయి. పన్నెండేళ్లపాటు పెప్సికో సీఈవోగా బాధ్యతలు నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా ఎందరో మహిళలకు స్ఫూర్తినిచ్చిన ఇంద్రా నూయి- 'నేనొక్కదాన్నే కాదు, మనలో చాలామందిమి ఇలాగే ఇంటికీ ఆఫీసుకూ మధ్య కత్తిమీద సాము చేస్తూ, సర్దుబాట్లు చేసుకుంటూ, బంధాలనూ బాధ్యతలనూ మేనేజ్ చేస్తూంటాం కదా... అందుకే ఇది నా జీవితకథే కాదు, అందరికీ పనికొచ్చే మాన్యూల్' అంటారు. మద్రాసులో పుట్టిపెరిగిన నూయి సైన్సులో డిగ్రీ చదివి కలకత్తా ఐఐఎంలో పీజీ డిప్లొమా చేశారు. టెక్స్‌టైల్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా యేల్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో సీట్ వచ్చింది. అమెరికా వెళ్లి పబ్లిక్, ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ చేశారు. ఆ సమయంలో సమ్మర్ ఇంటర్న్‌షిప్ కోసం ఇంటర్వ్యూకి వెళ్లాల్సి వచ్చింది. బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డ్రెస్ తప్పనిసరి కాబట్టి దాచుకున్న డబ్బంతా పెట్టి కుట్టించారు. అది చాలా లూజ్ అవడంతో చీర కట్టుకునే ఇంటర్వ్యూకు వెళ్లారు. నియమానికి వ్యతిరేకంగా, అందరికీ భిన్నంగా ఉన్నానన్న భావనని అధిగమించి తెలివైన సమాధానాలతో అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. వేర్వేరు సంస్థల్లో ఉద్యోగాలు చేశాక 1994లో పెప్సికోలో చేరారు. 'అప్పటికే పెద్ద పాప స్కూలుకెళ్తోంది, చిన్నపాపకి ఏడాదిన్నర. వాళ్లను చూసుకోవడం తేలికవుతుందని, ఇంటికి దగ్గరగా ఉందని, పెప్సి ఆఫర్‌ని తీసుకున్నాను. కాలంతోపాటు మారుతున్న ఆ సంస్థ కల్చర్ కూడా నచ్చింది' అంటారు నూయి. అప్పటివరకు ఆమె చేసిన ఉద్యోగాల్లో ఎక్కడా మహిళలు బాస్‌గా లేరు. ఇక్కడ ఎగ్జిక్యూటివ్ ఫ్లోర్‌లో ఒక మహిళగా, వలసదారుగా, శ్వేత జాతేతర వ్యక్తిగా ఆమె తనను తాను నిరూపించుకున్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2006లో సీఈవో అయ్యారు. చాలా విషయాల్లో వేగంగా మారుతున్న సమాజం కొన్ని విషయాల్లో మాత్రం తరతరాల నమ్మకాల్ని పట్టుకుని వేలాడుతోంది. వ్యాపార, ఆర్థిక, రాజకీయ రంగాలకు చెందిన నిపుణులు ఎప్పుడు కలిసినా టెక్నాలజీ నుంచి అంగారకయాత్ర వరకూ అన్నీ మాట్లాడతారు కానీ కుటుంబం మాటెత్తరు. వాళ్లకది చిన్న విషయం. దాని ఫలితం మాత్రం తీవ్రమైంది. కుటుంబ ఒత్తిళ్ల గురించి చర్చించకపోవడం వల్ల ఎందరో మహిళలు కెరీర్‌లో ముందుకు వెళ్లలేకపోతున్నారు. లేదంటే పెళ్లికీ, మాతృత్వానికి దూరమవుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదంటారు నూయి. కుటుంబ జీవితం తాలూకు ఆనందాలను కోల్పోవద్దని సూచిస్తారు. అనుభవాలనూ, ఎదుర్కొన్న సవాళ్లనూ ఇంద్రా నూయి ఎంతో వివరంగా రాసిన ఈ పుస్తకం కెరీర్ విమెన్ తప్పకుండా చదవాలి.

# పులివెందుల ఆర్టీసీ డిపో తనిఖీ

## హెడ్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి చెంగల్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30 :** పులివెందుల డిపోను హెడ్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరిం టి చెంగల్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రిటైర్మెంట్ రోజు కావున డిపో నందు పూర్వపు ఉద్యోగులు మరియు ప్రస్తుత ఉద్యోగులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెంగల రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికుల వద్ద మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆర్టీసీ బస్సులో ప్రయాణం సులభం, సురక్షితం మరియు సౌకర్యవంతం. అందుకే ఎప్పుడూ ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని విధంగా ప్రయాణికులకు నమ్మకం కలిగించాలని సూచిస్తూ ఆర్టీసీ డిపో గ్యారేజీలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిపో మేనేజర్ ఏ.ప్రేమ్ కుమార్ సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కుళ్లాయప్ప యూనియన్ ప్రతినిధులు పి సత్యనారాయణరావు ,ఎంఎం రెడ్డి, యు ఆర్ సి రెడ్డి, లీడింగ్ హ్యాండ్ కేఎం రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు




## భాను ప్రకాష్ ను సన్మానించిన భాజపా

# రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30 :** రాయలసీమ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ప్రశిక్షణ వర్గ గండికోటలో రెండు రోజులు పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ ను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సన్మానించరు. జమ్మలమడుగు ఎమ్మెల్యేఆదినారాయణ రెడ్డి చొరవతో మరియు ఆయన ఆధ్వర్యంలో రాయలసీమలోని అన్ని జిల్లాల మండల అధ్యక్షులు మరియు రాష్ట్ర పదాధికారుల శిక్షణ వర్గ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో చిన్నారులతో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యకర్తలను విశేషంగా అల రించాయి.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ పివిఎన్ మాధవ్ సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించిన దాసరి భాను ప్రకాష్ ను ప్రత్యేకంగా దుశ్యాలువతో అభినందించారు.. తనకు పార్టీలో ఇంత గుర్తింపు రావడానికి కారణమైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ వంగల శశి భూషణ్ రెడ్డి కి భాను ప్రకాష్ ధన్యవాదాలు తెలిపారు.

# మేడ ఈశ్వరయ్య, సరస్వతమ్మ

## అయ్యప్ప స్వామికి మూడు కిలోల వెండి గొడుగు బహుకరణ



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30 :** పులివెందుల పట్టణంలో కలిసి ఉన్న శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం సోమవారం జరగనుంది. వాటిలో భాగంగా అయ్యప్ప స్వామికి మేడ ఈశ్వరయ్య, సరస్వతమ్మ దంపతులు, కుటుంబ సభ్యుల సహకారంతో మూడు కిలోల వెండి గొడుగును చేయించడం జరిగింది. ఆదివారము ఉదయము మెడ ఈశ్వరయ్య ఇంటి వద్ద నుండి మంగళ వాయిద్యాలు నడుమ సంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో గురుస్వామి సుబ్బారెడ్డి, శివారెడ్డి, ఆలయ అర్చకులు రుద్రమూర్తిలతో గ్రామోత్సవముగా పురవీధుల గుండా , పాత బస్టాండ్, అమ్మవారి శాల వీధి, గుంతపజారు మీదుగా శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి స్వామి ఆలయానికి వెండి గొడుగును తీసుకువచ్చి సమర్పించారు. వెండి గొడుగు విలువ దాదాపు 4.5 లక్షలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినాంకాలమ్మ తల్లి



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30 :** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మదరాసా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ




వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 30 :** కూటమి ప్రభుత్వం ఫారూఖ్ షుబ్లీ ఉర్దూ అకాడమీ చైర్మెన్ గా ఎంపిక కావడం పట్ల మదరాసా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఎంహెచ్ పిఎస్ నాయకులు ఆదివారం వేంపల్లెలోని బిలాల్ మసీదులోని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎం ఎంహెచ్ పిఎస్ పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లీకి ఉర్దూ అకాడమీ చైర్మెన్ పదవి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. కూటమి ప్రభుత్వం పాలనలో ముస్లింలకు కూడ నామినేటెడ్ పదవులు ఇచ్చి రాజీకీయంలో రాణించేందుకు స్థానం కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం అన్నారు. ఫారూఖ్ షుబ్లీకి ఉర్దూ అకాడమీ చైర్మెన్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకీ, ఐటి శాఖ మంత్రి లోకేష్ బాబుకు, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉర్దూ అకాడమీ చైర్మెన్ పదవి పొందిన ఫారూఖ్ షుబ్లీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉర్దూ అకాడమీ ద్వారా ముస్లిం మైనార్టీలకు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం లభించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలోనే ముస్లిం మైనార్టీలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ కమిటీ సభ్యులు దర్బార్ వలి, మహమ్మద్ గౌస్, హుసేన్, అమీరుద్దీన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# వార్డెన్ లేదు...! గుడ్లు లేవు...!

**విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై ఎలాంటి రాజీ ఉండదు.**

**నిర్లక్ష్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవు..!**

**పులివెందుల ప్రభుత్వ బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**





పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30 :** ,పులివెందుల పట్టణం, బాకరపురం ప్రాంతంలో ఉన్న సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆదివారం ఉదయం 07బీ00 కు ఈ హాస్టల్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వసతులు, భోజన నాణ్యత, నిర్వహణ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించిన ఆయన ఇక్కడ నెలకొన్న సమస్యలపై, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులకు పెట్టె కోడిగుడ్లు సరఫరా చేస్తుండటం గమనించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లల ఆరోగ్యంపై ఇలాంటి నిర్లక్ష్యం అసహనీయమని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న పాలలో నాణ్యత లోపం ఉన్నట్టు నిర్ధారించిన ఆయన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వసతి గృహంలోని మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గదుల పరిశుభ్రత, మంచినీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలు ఉన్నాయని గుర్తించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారంపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు తమ బాధ్యతలను నిర్లక్ష్యంగా నిర్వర్తించడం తీవ్రంగా ఖండించిన ఆయన, ఇటువంటి నిర్లక్ష్యం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఇతర హాస్టళ్లను కూడా సమగ్రంగా తనిఖీ చేస్తామని, ఎక్కడైనా అవినీతి, నిర్లక్ష్యం చోటుచేసుకున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమం ప్రథమ ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రి కి దీనిపై స్పష్టమైన దృష్టి, పటిష్ట సంకల్పం ఉన్నాయని, కూటమీ ప్రభుత్వం సంక్షేమ రంగం బలోపేతానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థి లు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో టిడిపికి పూర్వ వైభవం రాబోతున్నది

**-వైసీపీ నుండి 200 వందల మంది టిడిపిలో చేరిక**

**-పార్టీ కోసం పని చేసి కార్యకర్తకు సముచిత స్థానం**

**- పార్టీలో మైనార్టీలకు ప్రాధాన్యత స్థానం ఇస్తాం**

**-వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగిరేస్తాం..**

**టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవి**






వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 30 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు లోను అయి టిడిపి పార్టీలోకి వలసలు రావడం చూస్తుంటే వేంపల్లెలో టిడిపికి పూర్వ వైభవం వస్తున్నదని పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రాయచోటి - పులివెందుల బైపాస్ రోడ్డులో వేంపల్లెకు చెందిన మైనార్టీ నేత మొండోడు ఫకృద్దీన్ కుమారుడైన గౌస్, బాబా, అబ్దుల్ వాహీద్, సుబహన్, హబిబ్ ఆధ్వర్యంలో దాదాపు పక్కిర్ పల్లె, మదీనాపురం, బిద్దాల మిట్ట ప్రాంతాల్లో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులు దాదాపు 500 టిడిపి తీర్థం పుచ్చుకోవడం జరిగింది. దీంతో పార్టీలోకి చేరిన వారందరికి టిడిపి పార్టీ కండువాలను బిటెక్ వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. భారీగా మహిళాలు రావడంతో పాటు బిటెక్ ను కలిసేందుకు ఎగబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పన ఏమండీ చేసిన కార్యకర్తలకు పదవులను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మైనార్టీలకు కూడ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాముఖ్యత స్థానం కల్పించి పదవులను కట్టబెట్టడం జరుగుతుందని చెప్పారు. గతంలో వైసిపి నాయకులు అధికారంలో ఉన్న ఆహకారంతో దౌర్జన్యం చేసి పదవులు అన్ని వైసీపీ నేతలకే కట్ట పెట్టడం జరిగిందని చెప్పారు. 30 సంవత్సరాల నుండి కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు పొందేందుకు ఎదురు చూసినప్పటికి కళ నేర వేరలేదని చెప్పారు. ప్రస్తుతం టిడిపి పార్టీ కూడ అధికారంలో ఉందని కాబట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూడ జడ్పీటీసీ, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్, వార్డు మెంబర్ అన్ని టిడిపి ఖాతాలో వేసుకోవడం జరుగుతుందని చెప్పారు. గత ఎన్నికల్లో రిగ్గింగుకు పాల్పడి వైసీపీ నేతలే టిడిపి రిగ్గింగ్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని స్థానిక వైసీపీ నేత చెప్పడం సిగ్గు చేటు అన్నారు. సర్పంచ్ పదవిని నామమాత్రంగా ఎస్సీకి ఇచ్చి చెక్ పవర్ తో పెత్తనం అంతా ఉప సర్పంచ్ చెలా ఇచ్చడం జరిగిందని చెప్పారు. పోలీసులు స్టేషన్ పై దాడి చేసిన కేసులో అమాయకులపై కేసులు లేకుండా చేస్తామని చెప్పారు. పోలీసులు కూడ వాటికి సహకరించాలని తెలిపారు. పక్కిర్ పల్లె, మదీనాపురంలో రోడ్లు, డ్రైయినేజీ కాలువలు లేవని గౌస్ బాబా తన దృష్టికి తెచ్చారని చెప్పారు. పక్కిర్ పల్లెలో, మదీనాపురంలో డ్రైనేజీ కాలువలు నిర్మాణం కొరకు అధికారులతో ప్రణాళికలు వేసి ప్రజలకు సమస్యలు లేకుండా చేస్తామని చెప్పారు. 15 రోజుల్లోగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా పనులను పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. డిసెంబర్ లో మూడవ వారంలో పులివెందులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తారని ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఎన్ఎస్ఎస్ కాలువ నుండి కాలేటి వాగుకు నీరు తెప్పించి వేంపల్లెలోని పాపాఘ్ని నదికి నీరు విడుదల చేసి తాగునీటి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ చెప్పారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని చెప్పారు. తల్లికి వందనం పథకం ఎక్కువగా ముస్లిం మైనార్టీలే లబ్ది పొందారని చెప్పారు. ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ టిడిపి పార్టీ అన్నారు. అలాంటి టిడిపి పార్టీలోకి ముస్లిం సోదరులు రావడం సంతోషంగా ఉందన్నారు. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలే స్థానిక సంస్థల పదవుల్లో ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని కాబట్టి స్థానిక సంస్థల పదవుల్లో టిడిపి నాయకులే ఉంటారని తెలిపారు. వేంపల్లెలో ఉన్న పెడ్డింగ్ సమస్యలు కూడ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు పనులు కూడ త్వరితగతిన పూర్తి అవుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. వైసిపి ఆరాచకాలు ఇంకా నుండి చెల్లవని బిటెక్ చెప్పారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున టీడీపీ పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. వేంపల్లెలో రిగ్గింగ్గ కు పాల్పడాలని వైసీపీ నేతలు చూస్తే ధైర్యంగా అడ్డుకున్న చరిత్ర టిడిపి కార్యకర్తలది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పార్థసారథిరెడ్డి, హైలెవల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి శ్రీదేవి, హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, మార్కెట్ యార్డ్ గోగుల మల్లికార్జున, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, పుష్పనాథ్ రెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు యాసిన్ తో పాటు భారీ సంఖ్యలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

# జాతీయ ఉపకారవేతన ప్రతిభా నమూనా పరీక్ష విజయవంతం.

**ప్రతిభా నమూనా పరీక్షలు విద్యార్థుల నైపుణ్యాలకు కొలమానాలు**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి**






పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30 :** గ్రామీణ ప్రాంతాలలో ఎంతో ప్రతిభాపాటవాలు గల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని, మట్టిలో మాణిక్యాలైన ఇటువంటి విద్యార్థుల ప్రతిభకు సాన పెట్టి, సుశిక్షితులైన ఉపాధ్యాయులు సరైన రీతిలో తర్ఫీదునిస్తే, మన కడప జిల్లాకు చెందిన శ్రీచరణి లాంటి అత్యున్నత ప్రతిభావంతులు, అసాధారణ దీక్షాదక్షులు వెలుగులోకి వస్తారని, అందులో భాగంగా, దివంగత మహానేత వైయస్సార్ ఆశయాలైన విద్య, విలువలు, విశ్వసనీయత అనే పునాదులతో ఆవిర్భవించిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి జాతీయ ఉపకార ప్రతిభానమూనా పరీక్షలు నిర్వహించి, ప్రతిభకు పట్టం కట్టే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అసోసియేషన్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సికె. వెంకటనాథరెడ్డి మార్గదర్శకత్వంలో పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అహోబిలపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్ ఎమ్ ఎమ్ ఏఎస్ ప్రతిభా నమూనా పరీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, విశిష్ట అతిథి మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పతో కలిసి మహానేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ బ్రోచర్ ను ఆవిష్కరించి, ప్రతిభ నమూనా పరీక్ష ప్రశ్న పత్రాన్ని రిలీజ్ చేసి, పరీక్షను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి 15వేల రూపాయలు, లింగాల మండల విద్యాశాఖ అధికారి చందా విశ్వనాథరెడ్డి 2500, వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సింగారెడ్డి అమర్నాథ్ రెడ్డి 2500 ప్రతిభా నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారు. జాతీయ ఉపకార వేతన ప్రతిభా నమూనా పరీక్షకు నియోజకవర్గంలోని వివిధ హైస్కూళ్లలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 564 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సీనియర్ ఉపాధ్యాయుడు గుజ్జుల కృష్ణారెడ్డి నేతృత్వంలో సాంకేతిక నిపుణుల బృందం మూల్యాంకనం నిర్వహించి విజేతలను ప్రకటించారు. పులివెందుల గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని ఎస్. హిమశ్రీ మొదటి బహుమతి సాధించి 5వేల రూపాయలు, చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె హైస్కూల్ విద్యార్థులు జి. వరుణ్ తేజ్, జి. మైథిలి ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి 3వేలు,2వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు పొందారు. మరో 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు కాన్సోలేషన్ బహుమతులు సాధించారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య, రామచంద్రారెడ్డి, అహోబిలపురం హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసరెడ్డి, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు, ఎస్ టి యు, ఏపీటీఎఫ్ తదితర సోదర ఉపాధ్యాయులతదితర సోదర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వెంకటనాథరెడ్డి, అమర్నాథరెడ్డి, సురేష్ రెడ్డి, రఘునాథరెడ్డి, జగన్, వెంకటరెడ్డి, చలమారెడ్డి, మదార్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 41 రోజులపాటు నిత్య అన్నదానం ....

### అన్నదాన సమితి కార్యదర్శి రాపా ప్రకాష్



కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 30 :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేడు డిసెంబరు ఒకటవ తేదీ నుండి 41 రోజులపాటు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ అధ్యక్షులు కర్ణాటము సుబ్రహ్మణ్యం తెలిపారు . ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు నిత్య అన్నదానం కొనసాగుతుంది అన్నారు కనేకల్ మండల వ్యాప్తంగా ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి మాలవేసిన భక్తులు మరియు ఏ మాలవేసిన భక్తులైన ఈ అన్న దానికి కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. అలాగే జిల్లావ్యాప్తంగా వివిధ పనుల మీద కనేకల్ కి వచ్చిన ఏ మాల ధరించిన స్వాములైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ 41 రోజులపాటు అన్నదానము భక్తులు ఇచ్చిన విరాళాలతోనే నడుపుతున్నట్లు వారు తెలిపారు. భక్తులు ఇచ్చిన విరాళాలు తప్ప ఏ ఇతర ఆదాయాలు దేవాలయమునకు లేవని తెలిపారు. ఎవరైనా దేవాలయంలో అన్నదానం చేయదలుచుకున్నవారు ఒక్కసారి 10.116 శాశ్వత అన్నదానము చెందాకి రాసిన యెడల ప్రతి సంవత్సరం వారి పేరు మీద ఒక్కరోజు అభిషేకాలు అర్చన చేసి అన్నదానం జరపబడును. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజులపాటు జరిగే అన్నదాని కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవాలయ అభివృద్ధికి తోర్పడాలని వారు విజ్ఞప్తి చేశారు

## ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడు కోవాలి



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 30 :** ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడు కోవాలని పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కోరారు. వేంపల్లెలోని గాంధీ రోడ్డులో నివాసం ఉన్న టిడిపి సీనియర్ మైనార్టీ నాయకుడు పూల అల్లాబక్షు ఇటివల మోకాలకు అపరేషన్ చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకోవడం జరిగింది. దీంతో ఆదివారం ఇంట్లో విశ్రాంతి తీసుకొంటున్న మైనార్టీ నేత పూల అల్లాబక్షును టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి పరామర్శించారు. ఆరోగ్య విషయాలపై పూల బక్షును అడిగి తెలుసుకున్నారు. వైద్యుల చెప్పిన సలహాలు తీసుకొని త్వరగా కొలుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్ర విజయవంతంగా సాగాలి

**అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం పలికిన నల్లగొండ వారి పల్లె గ్రామప్రజలు**



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30 :** అయ్యప్ప మాలధారణతో శబరిమలై కి పాదయాత్ర ప్రారంభించిన శ్రీనివాసులు రెడ్డి స్వామి బృందానికి నల్లగొండ వారి పల్లె గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. వివరాల్లోకి వెళితే గత పది రోజుల కిందట తెలంగాణలోని జోగులాంబ అమ్మవారి ఆలయం నుండి శబరిమలై కి పాదయాత్ర ప్రారంభించిన బండి శ్రీనివాసులు రెడ్డి స్వామి బృందం తన సొంత గ్రామమైన అంబక పల్లెకు చేరుకుని ఆవులయ్య స్వామి ఆశీర్వాదంతో పాదయాత్ర మధ్యలో నల్లగొండ వారి పల్లెకు చేరుకోగా పాదయాత్ర బృందానికి పల్లె ప్రజలు సాగర స్వాగతం పలికి అయ్యప్పలు ఏ ఆటంకం లేకుండా సురక్షితంగా వారి యాత్ర పూర్తి చేయాలని కోరుకున్నారు.

# అమ్మవారికి విశేష పూజలు



సింహాద్రిపురంకదిలించే వార్త/ నవంబర్ 30 : సింహాద్రిపురం అంకాలమ్మ గూడూరులో కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు

### విద్యార్థి దశ నుండే ప్రతి బాలిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి



లింగాల కదిలించే వార్త/ నవంబర్ 30:లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 100 మందికి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు ల్యాబ్ టెక్నీషియన్ నాగేష్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివ కేశవమ్మ మాట్లాడుతూ ప్రతి మనిషి రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి బాలిక నిత్యం పౌష్టికాహారం తుసుకొంటూ ఆరోగ్యం గా ఉండాలని, రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే జంక్, ఫాస్ట్ ఫుడ్ లాంటి ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యం గా ఉన్న ప్రతి ఒక్కరు చదువు లో రానించగలరు అని సూచించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలకు ఆధ్యాత్మికతపై అవగాహన

### కొనసాగుతున్న భగవత్ గీతా శిక్షణ తరగతులు



సింహాద్రిపురం కదిలించే వార్త/ నవంబర్ 30: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామంలో గంగమ్మ దేవత ఆలయ ఆవరణములో ఆదివారం 13వ వారం కొనసాగుతున్న భగవత్ గీతా శిక్షణ తరగతులు గురువుని మేడా సునీతా ఆధ్వర్యంలోప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలబాలికలకు సంస్కారం మరియు ఆధ్యాత్మికం పై అవగాహన కల్పించడం వలన భక్తి భావం పెంపొందింటుందని అంతేకాకుండా మంచి నడవడిక ఏర్పడుతుందని, ప్రతి ఆదివారం రెండో శనివారం సాయింత్రం 4 గ నుంచి 5 గం వరకు శిక్షణ తరగతులు నిర్వ హిషున్నట్లు సునీత తెలిపారు. కార్య క్రమం లోనిర్వాహకులు యాగంటి బాల కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు



తిరుపతి ప్రతినిధి,కదిలించే వార్త/ నవంబర్ 30: బిషప్స్ డయాసిస్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలోనూ యునైటెడ్ క్రిస్మస్ (సపోజ్ క్రిస్మస్) కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగనున్నాయని బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఎం ఏ అనిల్ పాల్ తెలిపారు. డిసెంబర్ ఒకటో తేదీన శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం లో బిషప్ గంజి ఆర్ గంజి యజ్ర ఆధ్వర్యంలో డిసెంబర్ 2వ తేదీ సిటీ చర్చ్ డిసెంబర్ 2విజయనగరం నందు రెవరెండ్ జాన్ మోజెస్ దుస్సి ఆధ్వర్యంలో 3వ తేదీ విశాఖపట్నంలోని సబ్బవరం కల్వరి అపోస్టికల్ చర్చ నందు బిషప్ ఎంఏ జాన్ పాల్ ఆధ్వర్యంలో 4వ తేదీన రాజమండ్రి బిషప్ పొన్నగంటి బాబ్జి ఆధ్వర్యంలో 5న బిషప్ జార్జ్ పాపఫ్ పాప ఆధ్వర్యంలో 6న విశాఖపట్నంలోని ము మురళి నగర్ నందు పాస్టర్ ఐజక్ ఆధ్వర్యంలో జరగనున్నాయని ఈ కార్యక్రమంలో అన్నిటికీ ముఖ్య అతిథిగా బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి అమూల్య సందేశాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల బిషప్స్ మరియు పాస్టర్లు పాల్గొనున్నారని తెలిపారు.


# పరుగు పందెంలో బంగారు పథకాన్ని కైవసం చేసుకున్న శివజ్యోతి




సింహాద్రిపురం కదిలించే వార్త/ నవంబర్ 30: తెలంగాణలో జరుగుతున్న సమావిధన్ శక్తి రన్ ఓపెన్ క్యాటగిరిలో సింహాద్రిపురం మండలం దిద్దికుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్ప శివ జ్యోతి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. మహిళల 3కిలోమీటర్ల పరుగు పందెంలో శివజ్యోతి తన అసాధారణ నైపుణ్యాలతో ప్రదర్శించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది సమావిధన్ శక్తి రన్ లొ మరో స్వర్ణం గెలిచింది. ఆమె ఖాతాలో ఇది రెండో స్వర్ణం కావడం విశేషం. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే ఆమె రాష్ట్ర స్థాయిలో రెండు స్వర్ణాలు గెలుచుకోవడం విశేషం రాష్ట్ర స్థాయిలో నిలకడగా రాణిస్తున్న ఆంధ్రప్రదేశ్ అథ్లెట్.. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలోనూ ఇదే జోరు కొనసాగిస్తానని ఆశాభావం వ్యక్తం చేసింది.

# నిజాలు తెలుసుకుని మాట్లాడు పట్టాభి

### మాజీ టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్




తిరుపతి ప్రతినిధి కదిలించే వార్త/ నవంబర్ 30: స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి నిర్ణయాధికారాలు ఉండవని, కమిటీలో చర్చలు మాత్రమే జరపొచ్చని, ఎస్టేట్ కమిటీలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని, నిర్ణయాలు తీసుకునే అధికారం ఎస్టేట్ కమిటీకి ఉండదని,అది కూడా తెలియని పట్టాభి అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు జూన్ నెల 19వ తేదీ 20 23 లో బోర్డు మీటింగ్లో పరకామణి కేసులో ఉన్న వ్యక్తిని శిక్షించకుండా, మధ్యవర్తిత్వం చేసి వదిలేశారన్నారు అని చెప్పారు. మధ్యవర్తిత్వం చేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.శిక్ష పడకుండా తీర్మానాలు చేసే అధికారం ఎస్టేట్ కమిటీకి ఉండదని తెలియదా మీకు, ఏదో మీ నాయకులు చెప్పారని వాళ్ళ మెప్పు కోసము ఏది పడితే అది మాట్లాడడం మీ విలువలను మీరు తగ్గి మాట్లాడినట్టు అవుతుందని తెలియజేశారు.ఎవరి మెప్పు కోసమో కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీయటం సమంజసం కాదని పట్టాభికి పోకల అశోక్ కుమార్ సూచించారు. ఏ తీర్మానాలైనా టీటీడీ బోర్డు లోనే జరుగుతాయని సభ్యుల సహకారంతోనే అది ఆమోదించడం జరుగుతుంది అని చెప్పారు. మీరు ఆరోపించిన కమిటీలో ఐఏఎస్ లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, టీటీడీ ఈవో, చైర్మన్ ఎస్టేట్ కమిటీ వింగ్ లో ఉంటారని నా ఒక్కడి వల్ల ఎలాంటి నిర్ణయాలు జరగవు అని, నా ద్వారా ఎలాంటి ఆర్థిక లావాదేవీలు ముడుపులు కానీ ఎవరికి అందజేయలేదని, ఈ విషయాలను సిఐడి ఆఫీస్ నందు అన్ని విషయాలు చెప్పానని అన్నారు. నేను తప్పు చేసి ఉంటే ఏ శిక్షకైనా సిద్ధమే అని, నాపైన అసత్య ఆరోపణలు చేసినంత మాత్రాన నా విలువ తగ్గిపోదని, ఇక ముందైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని పట్టాభి కి సూచన చేశారు. ఈ సమావేశంలో ఐక్య దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు చెంగయ్య, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# పరకామని కేసు నిగ్గుతేల్చాల్సిందే..

- అవినీతి భాగోతాన్ని బట్టబయలు చేయాలి
- దోషులను కఠినంగా శిక్షించాలి
- రష్యాతో సహకార ఒప్పందాలు చేసుకోవాలి
- అమెరికా బెదిరింపులకు తలొగ్గొద్దు
- మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ సూచన




తిరుపతి ప్రతినిధి కదిలించే వార్త/ నవంబర్ 30: తిరుపతి: తిరుమల పరకామని అవినీతి వ్యవహారంలో నేరం చేసిన వాళ్లు ఎవ్వరైనా కఠిన శిక్షలకు గురికావాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవిత్ర తీర్థంలో అవినీతి ఆందోళనకరమన్నారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి నిలయమైన శ్రీవారికి సమర్పించే పరకామిట్లో ఇంత పెద్ద స్థాయిలో అవినీతి జరగడం తీవ్ర విచారకరమని విమర్శించారు. సుమారు 30 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగి రవికుమార్ 14 కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తామంటే.. "అది స్వామివారికి లంచం ఇచ్చినట్టే కాదా?" అని ప్రశ్నించారు. కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ సతీష్ హత్య అనుమానాస్పదంగా ఉందన్నారు. ఈ కేసును నమోదు చేసిన ఇన్స్పెక్టర్ హత్యకు గురికావడం అనుమానాలు రేకెత్తిస్తోందని, వెనక ఉన్న సూత్రధారుల్ని బయటపెట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు.

### "అమెరికా బెదిరింపులకు భారత్ తలొగ్గదు"

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనపై మాట్లాడిన కె. నారాయణ ం రష్యా అధ్యక్షుడి పర్యటన నేపథ్యంలో అంతర్జాతీయంగా టెన్షన్ వాతావరణం నెలకొందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ 'టారిఫ్ వార్' పేరుతో అమెరికా చేసిన ఒత్తిళ్లను ఖండించారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రష్యాతో బలమైన సహకార ఒప్పందాలు చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

### "మోడీ ప్రభుత్వం కార్పొరేట్ చేతిలో బందీ"

దేశ ఆర్థిక వ్యవస్థ ధనిక వర్గాల ఆధీనంలోకి జారిపోతోందని, మోడీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదాని%-%అంబానీ పావులుగా మారిందని విమర్శలు గుప్పించారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ వారికే అప్పగించడం భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నదని చెప్పారు. "2047 నాటికి అభివృద్ధి చెందిన దేశమంటూ మరోవైపు ప్రజా ఆస్తులను మూటగట్టడమేంటి?" అని ప్రశ్నించారు.

### అమరావతి రైతుల హక్కులు రక్షించాలి

అమరావతి భూసేకరణలో అనేక అనుమానాలు ఉన్నాయని, గ్రామాల వారీగా పట్టాలు, లబ్ధిదారుల వివరాలపై పూర్తి పారదర్శకత అవసరమని కోరారు. నిజంగా ఇవ్వబడ్డ 10 ఇళ్ల నంబర్లు చెప్పలేని స్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. రైతుల భూములు, హక్కులు, భవిష్యత్తు రక్షించడం ప్రభుత్వ ధర్మమని గుర్తుచేశారు. పరిహారం, పునరావాస హామీల అమలుకు సమగ్ర రోడ్మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నదియా, ఉదయ్, నగర కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

# ఓబీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ కై ఈనెల 15 న ఛలో ఢిల్లీ

### ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ పిలుపు




తిరుపతి ప్రతినిధి కదిలించే వార్త/ నవంబర్ 30: చట్ట సభలలో ఓబీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని , ఏపీ,తెలంగాణ,మహారాష్ట్ర రాష్ట్రాల లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పన కై పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15,16 వ తేదీ లలో ఓబీసీ ల ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.అదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో విలేకర్ల సమావేశంలో వరప్రసాద్ యాదవ్

### ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షులు యూ. నరిసింహారావు ,

ఓబీసీ మహిళా సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమా బాయి ల తో కలిసి మాట్లాడుతూ ఏపీ లో టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో బీసీ లకు హామీ ఇచ్చిన 34% రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రస్తుత శీతాకాల సమావేశాలలో ప్రవేశ పెట్టి ఆమోదం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వం ఆనాదిగా బీసీ లకు అండంగా ఉందని, గత ప్రభుత్వం హయాంలో బీసీ స్థానిక సంస్థల రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు లో ఎస్ పి ఎల్ ద్వారా న్యాయ పోరాటం చేశారని వరప్రసాద్ యాదవ్ గుర్తు చేశారు . కేంద్ర ప్రభుత్వం లో కీలక భాగస్వామి గా ఉన్న టీడీపీ బీసీ రిజర్వేషన్ ల రాజ్యాంగ సవరణ కై ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు నాయకత్వం లో బీసీ మంత్రులు, బీసీ సంఘాల ప్రతినిధులు తో పంపి చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ లు అమలు చేసాల సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి చేయాలని వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రం లో ఓ బీసీ లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసే ఓబీ సీ బిల్లు పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశ పెట్టాలని వరప్రసాద్ యాదవ్ ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసారు . ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షుడు యు నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఓ బీసీ ల లోని అన్ని కులాల విద్యార్థుల కు నేషనల్ ఓవర్ సీస్ స్కాలర్ షిప్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రీసెర్చ్ స్కాలర్ విద్యార్థుల కు ప్రతి విద్యార్థి కి 30000 స్టైఫండ్ మంజూరు నాగేశ్వరరావు చేయాలని డిమాండ్ చేశారు. పి ఉమాబాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళా లకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించెందుకు ఎన్ బీ సి ఎఫ్ డి సి రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కు రూ .972 కోట్లు విడుదల చేయాలని సి ఎం చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాయలసీమ ఇంచార్జ్ విజయ్ ఉత్తరాధీ ,జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 6న శ్రీ శక్తి పీఠం ఆధ్వర్యంలో దశ సహస్ర సువాసిని పూజలు



తిరుపతి ప్రతినిధి కదిలించే వార్త/ నవంబర్ 30: శ్రీ శక్తి పీఠం ఆధ్వర్యంలో మంత్ర మహేశ్వరి, శ్రీ శక్తి పీఠాధీ శ్వరి, మాతాజీ రమ్యానంద భారతి స్వామిని 40వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 6 2026న "దశ సహస్ర సవాసిని" పూజలు నిర్వహించనున్నామని ఆ పీఠానికి సంబంధించిన నిర్వాహకులు తెలిపారు ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ శక్తిపీఠం మేనేజింగ్ కార్యదర్శి శ్రీకాంత్ ఆచార్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్ర రాష్ట్ర మహిళల భాగ్య, సౌభాగ్యముల కోసం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దశ సహస్ర సువాసిని పూజలో పాల్గొన్న,విన్న,అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ వాళ్ళకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, మాధవి, మహతి, యుగంధర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5న 23వ తిరుమల మహా పాదయాత్ర ప్రారంభం




తిరుపతి ప్రతినిధి కదిలించే వార్త/ నవంబర్ 30: రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి డిసెంబర్ ఐదో తారీఖున శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు 23వ తిరుమల శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మహాపాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజంపేట వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి అతని అనుచరులు తెలిపారు తిరుపతి ప్రెస్క్లబ్లో ఆదివారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు ఈ మహా పాదయాత్ర ఆకేపాడు ఎస్టేట్ వద్ద ఆకే పార్టీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి శిరిడి సాయిబాబా శ్రీ రామాలయం ఆంజనేయ స్వామి అయ్యప్ప స్వామి ఆలయాల సముదాయం నుంచి ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు ఐదో తారీఖున శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీదేవి భూదేవి శ్రీవారి కళ్యాణం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆకేపాడు వద్ద నిర్వహిస్తున్నామని తెలిపారు 11వ తారీఖున గురువారం ఉదయం ఐదు గంటలకు ఒంటిమిట్ట శ్రీ కోదండ స్వామి ఆలయం వరకు రాజంపేట శాసనసభ్యులు శ్రీ ఆకేపాటి అమ్మనాథరెడ్డి 11వ ఒంటిమిట్ట మహాపాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక భక్తులు ప్రజలు పాల్గొని మహాపాదయాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు

# అకాల వర్షాలతో అధిక తుఫానులతో రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి




కమలాపురం కదిలించే వార్త/ నవంబర్ 30: అకాల వర్షాలతో అధిక తుఫానులతో రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కాలంలో ప్రకృతి కరుణిగించి అన్ని పంటలు బాగా దిగుబడి వచ్చినప్పటికి గిట్టుబాటు ధరలు లేక ఈ కూడమీ ప్రభుత్వం ఆదుకోలేక పోవడం వలన రైతాంగమా తీవ్రంగా నష్ట పోయిందనారు దింతో పాటు అధిక వర్షాలకు తుపాన్ లకు పంటలుకు నష్టం వాటిల్లిందని ముఖ్యంగా ఉల్లి అరటి, పత్తి, మొక్క జొన్న మామిడి మిర్చి వరి, చామంతి మెలగు పంటలు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు పంట కోత సమయం, పంట దిగుబడిలేక ప్రభుత్వం ముందుస్త ప్రణాళిక లేకపోవడం రైతాంగం మీద దృష్టి పెట్టకపోవడం ప్రధాన కారణం ఉల్లి రైతులకు హెక్టార్కు 50,000 నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇంతవరకు దాని మూసే లేదన్నారు దాదాపు 5 నెలలు నుండి 173 కోట్లు పంటల బీమా పత్రికల ద్వారా ప్రకటన చేయడం తప్ప ఆచరణలో శూన్యమన్నారు నాయకులు విమర్శలుమాని కలెక్టర్ ఆధ్వర్యంలో పంట నష్ట పరిహారం అంచనాకు సమావేశం ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులు కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కలిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు గత వైసిపి ప్రభుత్వం లో పంటల బీమా గాని నష్టపరిహారంగానే ఆ సీజన్లోనే అందించవారమన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమా రెడ్డి రాజశేఖరరెడ్డి, పట్టణ కన్వీనర్, గంగాధర్ రెడ్డి మహమ్మద్ సాదిక్ ఇర్ఫాన్ భాష ధానం క్రిష్ణారెడ్డి, చంటి పాల్గొన్నారు

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- : డిసెంబర్ 1వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త/ నవంబర్ 30: మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. - అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్ 1వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :

డిసెంబర్ 1వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అట్టహాసంగా విభిన్న ప్రతిభావంతుల క్రీడల పోటీలు



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 30:** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం 2025 డిసెంబర్ 3వతేదీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎందులోనూ తీసిపోరని, వాళ్ళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని, వారికి విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ ద్వారా అన్ని సహాయ పరికరాలు తప్పక అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలకు రావడం ఎంతో సంతోషకరముగా ఉందని, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలలో వారికి రావాల్సిన రిజర్వేషన్ తప్పక పాటించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విభిన్న ప్రతిభావంతులకు అనుకూలంగా రాంప్స్, మరియు లిఫ్ట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని తెలిపారు. ప్రతి ఒక్కరు కార్డును తప్పక పొందాలని కోరారు. విభిన్న ప్రతిభావంతుల్లో దాగి ఉన్న అసాధారణ ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో ఉపకరిస్తాయని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన తెలిపారు. ఇందులో రన్నింగ్ 100 మీటర్స్, షాట్ ఫుట్, డిస్కస్ త్రు, లాంగ్ జంప్, సాఫ్ట్ బాల్ ఆటలు నిర్వహించగా, విభిన్న ప్రతిభావంతులు సుమారు 500 మంది క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎస్డీఓ మంజుల, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ సిబ్బంది మరియు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆయా ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ, భూబదలాయింపు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 30:** జిల్లాలో ఆయా ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ, భూబదలాయింపు 15 రోజుల లోపల త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూబదలాయింపుపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా శాఖల పరిధిలో ప్రధాన ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి వాటికి భూ సేకరణ, భూబదలాయింపులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నెడ్ క్యాప్ పరిధిలో ఏపి జెన్కో, ఎకోరెన్ ఎనర్జీ, ఏపి ఎన్జిఈఎల్ హరిత్ అమృత్ ప్రైవేట్ లిమిటెడ్, ఎనర్జీజెంట్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, క్లీన్ రెనెవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఐఏసీ పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కులు, మాజీ సైనికులకు భూకేటాయింపు, బిఎస్ఎన్ఎల్ 4జి మొబైల్ సర్వీసెస్, కమ్యూనిటీ హాల్ లకు, జుడిషియల్ శాఖ పరిధిలో కోర్టుల కోసం, రైల్వే, తదితర ప్రాజెక్టులకు భూ సేకరణ, భూబదలాయింపు చేపట్టాలన్నారు. ఆయా ప్రాజెక్ట్ లను సకాలంలో పూర్తి చేయడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయమై ఆయా శాఖల అధికారులు ప్రతిరోజు మానిటర్ చేయాలని, సమయపాలన ప్రకారం భూ సేకరణ, భూబదలాయింపు పూర్తి చేయాలని, ఇందులో ఉన్న సమస్యలను అధికారులు ప్రతి రోజు మాట్లాడి తొలగించి పరిష్కరించాలన్నారు. కొత్తగా భూబదలాయింపు వస్తే ఎక్కడ ఫైల్ పెండింగ్ ఉండడానికి వీలులేదని, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, రియాజుద్దీన్, వసంతలత, నెడ్ క్యాప్ అధికారి కిషోర్ కుమార్, ఏపీఐఏసీ మేనేజర్ శివమోహన్, బిఎస్ఎన్ఎల్ జెటిఎల్ రామకృష్ణ, ఆయా శాఖల అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్





అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 30:** ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన డాక్టర్ తాలిమెరాన్ ఏఓ జూనియర్ బాలికల జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 25-26లో భాగంగా శనివారం కేరళ - గోవా మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ లో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో దేశంలోని 16 రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, మణిపూర్, తమిళనాడు, కర్ణాటక, జార?ండ్, బీహార్, కేరళ, ఒడిశా, గోవా, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, మిజోరాం, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. నవంబర్ 16 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, కోటగిరి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

రాంనగర్ 80 ఫీట్ రోడ్డులోని ఆలయంలో బ్రహ్మముహూర్తంలో కార్యక్రమం

శాస్త్రోక్తంగా ప్రాణ ప్రతిష్ట, కలశార్చన కార్యక్రమాలు

స్వయంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 30:** అనంతపురం నగరంలోని రాంనగర్ 80ఫీట్ రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో జరిగిన స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఆదివారం బ్రహ్మముహూర్తంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టతో పాటు పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆలయ నిర్వాహకులు, భక్తులు, మాలాదారులు తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయానికి వెళ్లారు. అయ్యప్పస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అత్యంత శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలశార్చన, కలశ ప్రతిష్ఠ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా దగ్గుపాటి అన్నారు. ఆలయంలో అన్ని కార్యక్రమాలు చాలా శాస్త్రోక్తంగా నిర్వహించారని నిర్వాహకులను, గురుస్వాములను అభినందించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా తోడ్పాటును అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..



## నవంబర్ 2025 నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా

# సామాజిక భద్రత పెన్షన్లు డిసెంబర్ 2025 1న (నేడు) పంపిణీ....

నవంబర్ 2025 నెలకు సంబంధించిన 2,81,298 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు 125.39 కోట్ల రూపాయలు పంపిణీకి సర్వం సిద్ధం: జిల్లా కలెక్టర్ శ్రీ ఓ.ఆనంద్,ఐ.ఏ.ఎస్



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 30:** నవంబర్ 2025 నెలకు సంబంధించిన 2,81,298 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు 125.39 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు డిసెంబర్ 01 వ తేదీ న లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం అని జిల్లా కలెక్టర్ శ్రీ ఓ.ఆనంద్, ఐ.ఏ.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు డిసెంబర్ 1వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు టెలికాన్ఫరెన్స్ లో సూచిస్తూ నవంబర్ మాసం పెన్షన్లను డిసెంబర్ 1 వ తారీఖున పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని ఈ నెల నవంబర్ 29 నాడే సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీ లో ఉంచుకొన్న మొత్తాన్ని, డిసెంబర్ 1 వ తారీఖున సిబ్బంది అందరూ ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయుట కొరకు వారి పంపిణి ప్రదేశాలకి చేరుకొని ఉదయం 6.30 గం లకు యాప్ ఓపెన్ అయ్యాక పింఛను దారులకు పింఛన్లు పంపిణి చేపట్టాలని సూచించారు. డిసెంబర్ 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ పింఛనుదారుల ఇంటివద్దనే పింఛను ఇవ్వాలని, పింఛనుదారు ఇంటి నుండి ఖచ్చితంగా 300 మీటర్ల పరిధి దాటితే పని చేయదని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరకపోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయవలయునని తెలియచేసారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌరవంగా చిరునవ్వు తో పింఛను పంపిణీ చేయవలయునని ఆదేశించారు. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు వారి యొక్క చరవాణి కి సందేశం పంపబడుతుంది. వీరికి 02.12 .2025 తేదీ మధ్యాహ్నం 02.00 గం.ల నుండి 05.00 గం.ల వరకు గ్రామ/వార్డు సచివాలయంలో సంబంధిత వీరికి పింఛను మొత్తాన్ని తప్పనిసరిగా పంపిణి చేయాలని తెలిపారు. పెన్షన్ల పంపిణీ డిసెంబర్ 1న అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ మరియు మునిసిపల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి పంపిణీ ప్రదేశానికి ఉదయం 6.30 గం.ల లోగా చేరుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 7.00 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పెన్షన్ పంపిణి చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని మరియు ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయవలెనని తెలియజేశారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో క్రమశిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్ దారులకు అందరికీ విధానం పై వ్యక్తిగతంగా తెలియచేయాలని కలెక్టర్ తెలిపారు.

# ఆధ్యాత్మిక శుద్ధి- క్రమశిక్షణ, భక్తిని పెపొందేంచేది మలధారణ

నేడు పులివెందులలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30:** కార్తీక మాసంలో 41ఒక రోజులు కఠోర దీక్షతో అయ్యప్ప మాల ధరించిన స్వాములు కలిసి ఏడాదికి ఒక మారు భక్తి శ్రద్ధలతో నిర్వహించే అయ్యప్ప స్వామి మండల పూజ సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, అయ్యప్ప గురుస్వాములు సూచించారు. సోమవారం పులివెందుల పట్టణంలో సోమవారం శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి మండల పూజ గ్రామోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ నిర్వాహకులు గురుస్వాములు అయ్యప్ప స్వాములు వెల్లడించారు.


### అయ్యప్ప భక్తుల నియమాలు

అయ్యప్ప స్వామి మండల పూజ అనేది 41 రోజుల కఠిన దీక్షతో కూడుకున్నది, ఇది ఆధ్యాత్మిక శుద్ధి, క్రమశిక్షణ, భక్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమయంలో భక్తులు చన్నీటి స్నానాలు, స్వామి స్తోత్ర పఠనం వంటి కఠినమైన నియమాలను పాటిస్తారు, ఇది జీవితంలోని వివిధ అంశాలలో విజయం సాధించడానికి తోడ్పడుతుందని నమ్ముతారు.

### మండల పూజ ప్రాముఖ్యత:

ఈ దీక్ష భక్తుల మనస్సు మరియు శరీరాన్ని శుద్ధి చేయడానికి సహాయపడుతుంది. 41 రోజుల పాటు కఠినమైన నియమాలు పాటించడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుంది. నిరంతరం స్వామిని ధ్యానించడం వల్ల భక్తి పెరుగుతుంది. చన్నీటి స్నానం, దీక్ష వంటివి శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తాయని నమ్ముతారు. అయ్యప్ప పూజ జీవితంలోని

అన్ని రంగాలలో విజయం సాధించడానికి సహాయపడుతుందని భావిస్తారు.



### పూజ నియమాలు ఆచారాలు

మాల ధారణతో పూజ ప్రారంభమవుతుంది. ఈ మాలను పూజించి, స్వామిని ఆవాహన చేసి ధరిస్తారు. మండల కాలం (41 రోజులు) పాటు ఉపవాసం ఉండాలి. ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం చన్నీటి స్నానం చేయాలి. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేయాలి. ఆహారంలో సాత్విక గుణాలను పాటించాలి. ధూమపానం, మద్యపానం వంటివి పూర్తిగా నిషిద్ధం. నలుపు లేదా కాషాయ రంగు దుస్తులు ధరించాలి. స్వామియే శరణం అయ్యప్ప అనే మంత్రాన్ని నిత్యం జపించాలి. ప్రతి భక్తుడిని అయ్యప్పగా భావించి గౌరవించాలి..

### అయ్యప్ప స్వామి మండల పూజ భక్తి, ఐక్యతకు ప్రతీక

కార్తీకమాసం ప్రారంభమయ్యే సరికి హైందవ సమాజంలో ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంటుంది. మాల ధరించిన అయ్యప్ప భక్తులు మండల పూజలు ప్రారంభించి నలభై ఒక్క రోజులు నియమ నిష్టలతో, భక్తి పరవశంతో జీవనం సాగించడం సంప్రదాయంగా మారిపోయింది. ఈ మండల దీక్షలో భక్తి మాత్రమే కాదు, జీవన విద్య, సామాజిక సమగ్రత, సమానత్వ స్ఫూర్తి ప్రతిబింబిస్తాయి. మండల పూజల రోజుల్లో కులం, మతం, ప్రాంతం, వర్గం అన్న అడ్డుగోడలు పూర్తిగా కూలిపోతాయి. ఒకే చోట వేలాది మంది భక్తులు 'స్వామి శరణం అయ్యప్ప' అంటూ చేరి, కలిసి పాడుతూ, కలిసి ఆడుతూ, కలిసి భోజనం చేస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకుంటారు. పెద్దా %-% చిన్నా అన్న భావన లేకుండా, అందరూ స్వాములే%ా% అందరూ భక్తులే%ా% అనేది ఈ పూజల ప్రధాన సందేశం. భక్తులలోని ఈ ఐక్యత, పరస్పర సహకారం హైందవ సమాజానికి ఒక అద్దం లాంటిది. సమాజంలో నేడు విభజనలు పెరిగిపోతున్న వేళ అయ్యప్ప భక్తులు చూపే ఈ సామరస్య మార్గం విశేషంగా నిలుస్తోంది. మండల పూజలు కేవలం ఆచారం కాదు%ా% మనసులను దగ్గర చేసే ఆధ్యాత్మిక వంతెన. ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో మండల పూజల సందడి కనిపిస్తూనే ఉంటుంది. హరివిల్లు లాంటి ఈ భక్తి ప్రయాణం కుటుంబాల్లో శాంతి, మానసిక ప్రశాంతతను తీసుకువస్తుంది. అంకితభావంతో, నియమ నిష్టలతో నడిపే ఈ ఆరాధన భక్తులకు కొత్త జీవనశక్తిని అందిస్తుంది. అయ్యప్ప స్వామి కృప, భక్తుల ఏకతా శక్తి, ఆధ్యాత్మిక పరిపక్వత. అందుకే అయ్యప్ప మండల పూజలు సంవత్సరానికోసారి తిరిగి వస్తూనే ఉంటాయి%ా% కానీ ప్రతిసారి మనుషుల మధ్య ప్రేమను, సమానత్వాన్ని, ఐక్యతను మరింత బలపరుస్తూ వెళ్తుంటాయి.

# ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

పేదల ఆరోగ్యం కోసం కృషి చేయడం గొప్ప విషయం

విక్రమసింగ్ రాజ్ పురోహిత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి







అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 30:** ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలని... అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. కమలా నగర్ లోని రఘువీరా టవర్స్ వద్ద టిడిపి 15వ డివిజన్ ఇంచార్జ్ విక్రమ్ సింగ్ రాజ్ పురోహిత్ మరియు శోభా శారీస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రఘువీరా టవర్స్ సెల్లార్ లో




నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి సహకారంతో ఇక్కడ గుండె, కంటి, దంతాలకు సంబంధించిన వాటికి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి 15వ డివిజన్ ఇన్చార్జ్ విక్రమసింగ్ రాజ్ పురోహిత్ వైద్య శిబిరం నిర్వహించినందుకు అభినందించారు. మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సమాజానికి ఖర్చు చేయడం అన్నది గొప్ప విషయం అన్నారు. కేవలం ఒక 15వ డివిజన్ లో మాత్రమే కాకుండా ఇతర డివిజన్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి వైద్యం అందేలా చూస్తోందని.. అయితే ఇలాంటి వైద్య శిబిరాలు కూడా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వంతుగా సహకారం ఎప్పటికీ ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# తప్పు చేసిన వారు శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లక తప్పదు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అర్బన్ టీడీపీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మొత్తం 34మంది రూ.23.08లక్షల రూపాయల చెక్కులు అందజేత

ప్రజలకు వందశాతం చేరువయ్యేలా పని చేస్తాను

పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చాం.. ఏ పార్టీ వారైనా సరే ఉపేక్షించేది లేదు

అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 30:** తప్పు చేస్తే ఏ పార్టీ వారైనా శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లక తప్పదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 34 మందికి రూ.23.08 లక్షల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇచ్చిన వాటిలో 50 శాతానికి పైగా మైనార్టీలకు లబ్ది జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో లాగా పార్టీలు చూసి పథకాలు ఇవ్వడం లేదన్నారు. నా పని తీరుపై 75% మంది సంతృప్తిగా ఉన్నారని ఒక రిపోర్ట్ ఇచ్చారని... భవిష్యత్తులో 100% ప్రజలకు చేరువయ్యేలా పని చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు.



ఎక్కడ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నది కాదని.. ప్రజా సమస్యల పరిష్కారమవుతున్నాయా లేదా అనేది ముఖ్యమన్నారు. మేయర్ వసీం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని... ఆయన ఒక డమ్మీ అన్నారు. ఎక్కడో అద్దాలు షాపులో ఉన్న వ్యక్తిని తన అంకుల్ మేయర్ ని చేశాడని.. అందుకే ఆయన చెప్పినట్టుగా చేస్తారని.. ఆయన మాట్లాడమన్నట్టుగా మాట్లాడుతున్నారని అన్నారు. నగరంలో వైసిపి నాయకులు గత కొన్ని రోజులుగా ఇష్టానుసారం దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఎవరు గొడవలు పడ్డా పోలీసులు ఉపేక్షించరని.. వారికి పూర్తిస్థాయిలో స్వేచ్ఛనిచ్చామన్నారు. గతంలో వైసిపి నాయకుల లాగా ఇళ్ల వద్దకు పిలిపించుకొని ఫలానా వారిని అరెస్టు చేయండి అని చెప్పే విధానం ఇక్కడ లేదన్నారు. ఇందులో భాగంగానే జడ్పీ చైర్మన్ సమీప బంధువు, 3వ డివిజన్ కి చెందిన కార్పొరేటర్ భర్త కృష్ణమూర్తిని అరెస్టు చేశారన్నారు. కేవలం బూత్ కన్వీనర్ గా తీసుకున్నారన్న కారణంతో కురబ గోపాల్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టారన్నారు. అందుకే పోలీసుల అరెస్టు చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనుచరుడు సత్యనారాయణ రెడ్డి సాయి నగర్ లో ఆసుపత్రి పై దాడి చేసి అక్కడ ఉన్న వారిని బెదిరించారని, రౌడీయిజం చేశారన్నారు. అందుకే అతన్ని కూడా పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఇక్కడ ఎవరైనా సరే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే టిడిపితో సహా ఏ పార్టీ వారిపైన అయినా చర్యలు ఉంటాయన్నారు. దాడులు చేసిందే కాక తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చూడండి అంటూ కొంతమంది నాయకులు హెచ్చరిస్తున్నారన్నారు. కొందరు రప్పా రప్పా అంటే మరికొందరు చంపుతామన్న పోస్టర్లు పెడుతున్నారన్నారు. వీరంతా అధికారంలోకి వచ్చేది కల్లా అని.. మరో 20ఏళ్లు మా దరిదాపుల్లో కూడా వారు ఉండరన్నారు. రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే వారి ఉద్దేశమన్నారు. గత ఐదేళ్లలో ఎంతోమంది స్కాములు చేశారన్నారు. ఇప్పటికే 50 మంది జైలు బాట పట్టారన్నారు. 3500 కోట్ల లిక్కర్ స్కామ్, అత్యంత పవిత్రమైన తిరుమల లడ్డూ కల్తీ చేశారన్నారు. వైజాగ్ లో ఋషికొండపై 500 కోట్లతో ప్యాలెస్ ఎవరికోసం నిర్మించారో తెలియదన్నారు. ఎవడబ్బ సొమ్మని ప్రజల సొమ్ము ఇలా దుర్వినియోగం చేశారని నిలదీశారు. కచ్చితంగా తప్పులు చేసేవారు, దౌర్జన్యాలు చేసే వారికి శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లలిత్ కుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ రాజారావు, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, క్లస్టర్ ఇంచార్జ్ దలవాయి రమాదేవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, డాక్టర్ హరి, కృష్ణం రఘు, జయప్ప, ఈడిగ నాగభూషణం, భక్తవత్సలం నాయుడు, వెంకటరాముడు, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థలకు సెలవు

పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 30:** డిసెంబర్ 01 వ తేదీన జిల్లా లోని అన్ని పాఠశాలలు, కళాశాలలు,అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సెలవుగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా తెలియజేస్తూ దిత్వా"తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,మరియు అంగన్వాడీ కేంద్రాలకు డిసెంబర్ 01వ తేదీన సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# డిసెంబరు 1న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**అర్జీలను " వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



పుట్టపర్తి,**కదిలించే వార్త/ నవంబర్ 30:** డిసెంబరు 1న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా " లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో

# జిల్లాలో " కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ " లు

**అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని పలు సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో తనిఖీలు**

**రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితుల ఇళ్లల్లో విస్తృత చెకింగులు**

**కళ్యాణదుర్గం, తాడిపత్రి, రాయదుర్గం పోలీసుస్టేషన్ల పరిధిల్లో రికార్డులు సరిగా లేని 72 బైకులు, 3 ఆటోలు, 2 కార్లు, 64 మద్యం సీసాలు స్వాధీనంతో పాటు అదుపులోకి ఇద్దరు మట్కా బీటర్లు**





అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ నవంబర్ 30:**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఈరోజు వేకువజామునే కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల మరియు ఇతర రాష్ట్రాల మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో మరియు పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం... గ్రామసభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు.

# వివాహ మహోత్సవానికి

# హాజరైన ఉమామహేశ్వర నాయుడు



కళ్యాణదుర్గం **కదిలించే వార్త/ నవంబర్ 30:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు వన్నూరప్ప ఆహ్వానం మేరకు వారి కుమార్తె మూర్తమ్మ వెడ్స్ మారుతి ప్రసాద్ ల వివాహ వేడుకకు ఫాదర్ ఫెర్రర్ కళ్యాణ మండపంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లికళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల ఎంపీపీ కమలమ్మా నాగరాజు, మాజీ జడ్పీటీసీ రాజగోపాల్, ఆపిలేపల్లి సర్పంచ్ అతావుల్లా, జంబుగుంపల సర్పంచ్ గంగాధర, మహంతాపురం ఎంపీటీసీ ఈరన్న, సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, రాముా, ఐటీ వింగ్ మర్రిస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, అనుమప్ప, అనిల్, తదితరులు పాల్గొన్నారు.


# వైసిపి కోటి సంతకాల కార్యక్రమం ఒక పెద్ద డ్రామా

**ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో ఉదారంగా స్పందిస్తున్నారు**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**మొత్తం 27 మందికి రూ.17.50 లక్షల సాయం మంజూరు**

**19మందికి 12లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**



రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 30:** రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం ఒక పెద్ద డ్రామా అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆమె పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మొత్తం 27మందికి రూ.17.50లక్షలు (ఎల్ఓసి తో పాటు) మంజూరు కాగా వారిలో 19మందికి 12లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కష్ట కాలంలో తమకు ఇంత పెద్ద ఎత్తున సహాయం చేస్తున్నారని లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి వైద్యం అందాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు తాజాగా చర్యలు చేపట్టిందని వివరించారు. మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో పూర్తిచేసి అన్ని వర్గాలకు వైద్యం వైద్య విద్య అందించాలని చూస్తోందన్నారు. కానీ వైసీపీ దీనిపై కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండగా మెడికల్ కళాశాలలో పూర్తి చేయకుండా ఇప్పుడు ప్రభుత్వానికి అడ్డుపడుతున్నారన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మబోరని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# వివాహ మహోత్సవానికి

# హాజరైన ఉమామహేశ్వర నాయుడు...



అనంతపురం **కదిలించే వార్త/ నవంబర్ 30:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం మందలపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు సన్న దుర్గప్ప ఆహ్వానం మేరకు వారి కుమారుడు అంజి వెడ్స్ నవీన్ శ్రీ ల వివాహ వేడుకకు వరుడి స్వగృహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల ఎంపీపీ కమలమ్మా నాగరాజు, ఆపిలేపల్లి సర్పంచ్ అతావుల్లా, జంబుగుంపల్లి సర్పంచ్ గంగాధర, మహంతాపురం ఎంపీటీసీ ఈరన్న, రాముా, ఐటీ వింగ్ మర్రిస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, అనుమప్ప, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం

# సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండి

**డిసెంబర్ 7, 2025 సాయుధ దళాల ఫ్లాగ్ డే సంక్షేమ నిధికి సంబంధించిన కార్ ఫ్లాగ్ లను, స్టిక్కర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**



పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 30:** దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండి అని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నందు జిల్లా సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి డిసెంబర్ 7, 2025 సాయుధ దళాల ఫ్లాగ్ డే సంక్షేమ నిధికి సంబంధించిన కార్ ఫ్లాగ్ లను, స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మన సాయుధ దళాలు దేశ సరిహద్దులలో 24 గంటలు పహారా కాస్తు దేశ రక్షణలో సేవ చేస్తున్నారని, సైనికులు, మాజీ సైనికులు యుద్ధ సమయంలోనూ, విపత్తు సమయంలోనూ, శాంతి సమయంలోను దేశానికి అండగా ఉంటున్నారని వారికి మనం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సైనికుల సేవలకు గుర్తింపుగా పౌర సమాజం ఇచ్చే గౌరవం చిహ్నంగా ఈ ఫ్లాగ్ డే నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప కలెక్టర్ కి వివరిస్తూ కార్ ఫ్లాగ్ లు 5000 స్టిక్కర్లు, 3500 అందుబాటులో ఉంచడం జరిగిందని, కార్ ఫ్లాగ్ ఒకటికి ఐదు రూపాయలుగా, స్టిక్కర్ ఒక్కొక్కటి రెండు రూపాయలు గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అందరూ విరివిగా కొనుగోలు చేసి సహకరించాలని, సాయుధ దళాల పతాక దినోత్సవంనకు విరివిగా స్వచ్ఛందంగా విరాళాలను కింద తెలిపిన అకౌంటుకు జమ చేయగలరని కోరారు. గత సంవత్సరం ఆరు లక్షల 68 వేల రూపాయలు విరాళాలు సేకరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి, అనంతపురము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 62076956433 ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్. పురుషోత్తం, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దాం... యువతను కాపాడుకుందాం

**జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**

**డ్రగ్స్ సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చు**

**జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్**





పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 30:** డ్రగ్స్ రహిత జిల్లా కొరకు పాటు పడి యువతను కాపాడుకునేలా అందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో... ఈగిల్ అండ్ ఎన్కార్డ్ మీటింగ్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో గంజాయి, మత్తుపదార్ధాల నివారణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో చేపట్టిన చర్యలను పిపిటి ద్వారా ఎస్పీ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో స్థాయిలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నారన్నారు. అదే విధంగా యువత ఫోన్స్, ట్యాబ్స్ కు అలవాటు పడి చెడు అలవాట్లుకు బానిసవుతున్నారన్నారు. పెద్దలు చెప్పిన మాటలు విని సమాజానికి ఉపయోపడే పనులు చేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... 2025 లో 12 కేసులలో 32 కేజీల గంజాయి సీజ్ 52 మందిని అరెస్ట్ చేశామని, 7 వాహనాలు కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి సహకారంతో 39 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 53 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులు ఇందిరా, లక్ష్మీకాంతరెడ్డి, డీఈవో కిష్టప్ప, డి ఐ ఓ సయ్యద్ ఓలా, డిఆర్డిఏ పిడి నర్సయ్య, వైద్యశాఖ వీర కుమార్ రెడ్డి, డిపిఓ సమత, జీఎస్డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి


# హాజరైన ఉమామహేశ్వర నాయుడు





కళ్యాణదుర్గం **కదిలించే వార్త/ నవంబర్ 30:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం మలయనూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గోవిందప్ప ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ ఓబన్న, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీలు బయన్న, ఈరన్న నాయకులు వేముల గిరిబాబు, వేముల శ్రీనివాస్ చౌదరి, యువ నాయకుడు రవిచంద్ర రెడ్డి,నాగప్ప, నాగేంద్ర, గురుస్వామి,పెదరాజప్ప, గోవిందప్ప, ముద్దుల పాలయ్య, ఘాటుకపాలయ్య, శివలింగప్ప, నాగరాజు, సోమశేఖర,శివన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు గా సాజిదా బేగం!



ఆత్మకూర్ **కదిలించే వార్త/ నవంబర్ 30:** ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన సాజిదా బేగం అవార్డును అందుకున్నారు. ఆదివారం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయుల ఆత్మీయసమావేశంలో గతంలో ప్రైవేటు ఉపాధ్యాయురాలుగా ఉత్తమ సేవలందించినందుకు గాను ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సాజిదా బేగా మాట్లాడుతూ గతంలో ప్రైవేటు ఉపాధ్యాయురాలుగా పని చేసిన తనను గుర్తించి అవార్డు ప్రధానం చేసి సన్మానించినందుకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర నాయకులు ఎండి షబ్బీర్ అలీ సునీల్, కి తనకు సహకరించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల

# మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**డిసెంబర్ 1న పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆమడ గూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం.**

**01.12.25 ఆమడ గూరు మండలంలో పుట్టపర్తి నియోజకవర్గ గౌరవనీయులు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ**



పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 30:** పుట్టపర్తి నియోజవర్గంలోని ఆమడ గూరు మండలంలో సోమవారం గౌరవనీయులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేపడతారు. ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆమడగూరు మండలంలోనీ మహమ్మదా బాద్ లో ఉదయం 7.30 గంటలకు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారు. పెన్షన్లు పంపిణి చేసే గ్రామాలు.

ఉదయం 8 గంటలకు కసముద్రం లో

ఉదయం 8.30 గంటలకు అమడ గూరులో

ఉదయం 9 గంటలకు చినగానిపల్లి లో

ఉదయం 10 గంటలకు చీకురేవుపల్లి లో ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేపడతారు . దయచేసి స్థానిక ఎమ్మెల్యే తోపాటు మాజీమంత్రి చేతుల మీదుగా సామాజిక పింఛన్లు పంపిణీ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరై జయప్రదం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పీ ఆర్వో ఎద్దుల సంతోష్ రెడ్డి కోరారు

# అధికారులూ మరింత అప్రమత్తంగా ఉండండి.

**ప్లాస్టిక్, థర్మాకోల్ వంటి వ్యర్థాలు కాలువల్లో వెయ్యొద్దండి.**

**సాయం కొరకు 0877-2256766, 9000822909 సంప్రదించండి.**

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య.**





**కదిలించే వార్త/ నవంబర్ 30:** దిత్వా తుఫాన్ నేపథ్యంలో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్. మౌర్య అధికారులు, సిబ్బంది ని ఆదేశించారు. తుఫాన్ నేపథ్యంలో ఆదివారం నగరంలోని లక్ష్మీపురం కూడలి, డి.ఆర్.మహల్ రోడ్డు, లెప్రసీ కాలనీ తో పాటు పలు ప్రాంతాల్లో అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో చెత్త వేయడం వలన ఎక్కడిక్కడ పేరుకు పోయి వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్, కూరగాయల వ్యర్థాలు, థర్మాకోల్ షీట్లు వంటివి వేయడం వలన నీరు ఆగిపోతున్నాయని తెలిపారు. మీ ఇంటి నుండి ఏర్పడిన వ్యర్థాలను మీ ఇంటికి వచ్చేఆ సిబ్బందికి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వర్షపునీరు బయటికి పంపేందుకు మ్యాన్ హోల్స్ ఉంటాయని అటువంటి ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాలు ఎక్కువగా ఉన్న తరుణంలో ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రావొద్దని తెలిపారు. వర్షంలో ఇబ్బందులు కలిగిన వారి కొరకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పురాతన భవనాలు, చెట్ల కింద నివాసం ఉండొద్దని ప్రజలను కోరారు. అండర్ బ్రిడ్జిలు, నీరు ఎక్కువగా చేరే ప్రాంతాల వద్దకు వెళ్లొద్దని, జాగ్రత్త గా ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సాయం కొరకు కంట్రోల్ రూమ్ 0877-2256766, 9000822909 సంప్రదించాలని సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ లు వెంకట ప్రసాద్, రాజు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు...



కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 30:** కనేకల్ మండలం అదిగానీపల్లి గ్రామంలో ఆదివారం రోజున భక్త కనకదాస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉదయం నుంచి గంగ పూజా, కలసపూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ పుర వీధిలో భక్త కనకదాస్ చిత్రపటాన్ని ఊరేగిస్తూ భక్తులు శోభాయాత్రగా తీర్థయాత్ర చేశారు. కురుబ సంఘ నాయకులు గోపాల, గురుస్వామి, ఎల్లప్ప, మణి, విరూపాక్ష, ఆంజనేయ పూజారి హనుమంతప్ప, నాగేష్, వంశీ, కల్యాణ్, వన్నా రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హర్షాతిరేకంగా పాల్గొని భక్తి ఘనతను చాటారు

# రచుమర్రి గ్రామంలో

# కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం....



కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 30:** కనేకల్ మండలం పరిధిలోని రచ్చుమర్రి గ్రామమునందు రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం రోజునరచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గెనిగేరి నాగిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని పండించిన పంటలకు సరియైన గిట్టుబాటు ధరలు అందించలేకపోతున్నారని 50 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని కానీ ఇప్పటివరకు ఇవ్వలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెనిగేరి నాగిరెడ్డి, హుళ్ళి నాగరాజు,ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి , కెంగుంట రామిరెడ్డి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మృతుడు చంద్రశేఖర్

# భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



పుట్టపర్తి **కదిలించే వార్త/ నవంబర్ 30:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : పుట్టపర్తి టిడిపికి చెందిన చెరుకూరి తిరుపాలమ్మ కుమారుడు యువ సాఫ్ట్వేర్ చంద్రశేఖర్ (45) కృష్ణా జిల్లా నందిగామ మండలంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. చంద్రశేఖర్ అంత్యక్రియలు సొంత గ్రామమైన పుట్టపర్తిలో శనివారం నిర్వహించారు.ఈ అంత్యక్రియలకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మృతుడు చంద్రశేఖర్ భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి **కదిలించే వార్త, నవంబర్ 30 :** తిరుపతి జిల్లాల్లో– దిత్వా తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రజలకు భద్రతా సూచనలు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలి. వాగులు, వంకలు, చెరువులు, డ్యామ్‌లు, రిజర్వాయర్లకు దూరంగా ఉండాలి. రాత్రి వేళల్లో అవసరం లేని ప్రయాణాలు మానుకోవాలి పిల్లలను నీటి ప్రవాహం, నిల్వ ప్రదేశాలకు అనుమతించకూడదు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన, తీగలు పడిపోయిన ప్రాంతాలకు వెళ్లరాదు. భారీ వర్షాలు, నీటి మట్టం పెరుగుదల గమనించిన వెంటనే సురక్షిత ప్రదేశాలకు మారాలి. ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ఫోటోలు/వీడియోలు తీయడం పూర్తిగా నిషేధం. ప్రవాహం ఉన్న ప్రదేశాల్లో వాహనాలను ఆపరాదు, నడవడానికి ప్రయత్నించకూడదు.





ఏవైనా ప్రమాద సూచనలు గమనించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలి. జిల్లా ఎస్పి శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్. గారు. దిత్వా తుఫాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల సమయంలో, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు పిచ్చటూరు, అరనియార్ డ్యామ్ మరియు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను స్వయంగా పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. ఆరణ్య రిజర్వాయర్ కెపాసిటీ 1.8 కాగా ప్రస్తుతం 1.6 కు చేరుకోవడంతో వరద నీరు పెరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తించారు. దీనితో ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకుంటూ, అత్యవసర పరిస్థితులు వస్తే గేట్లను ఎత్తివేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే 400 క్యూసెక్స్ నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈరోజు, రేపు తుఫాను ప్రభావం కొనసాగనున్నందున ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసర అవసరాలకే బయటకు రావాలని సూచించారు. ముఖ్యంగా వాగులు, వంకలు, కల్వర్టు, బ్రిడ్జిల వద్ద నీటి మట్టం పెరిగే ప్రమాదం ఉన్నందున "ఎప్పుడూ వెళ్లే దారే కదా" అని భావించి ప్రవాహం ఉన్న ప్రదేశాల్లో దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. భారీ వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన ప్రాంతాలు, తీగలు తెగి పడిన ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను నీటి నిల్వ ప్రదేశాలకు అనుమతించవద్దని తెలిపారు ప్రజల భద్రత కోసం పోలీసులు, ఫైర్ సర్వీసులు, 108 అంబులెన్స్‌తో పాటు బృందాలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండగా, ప్రమాద ప్రభావిత ప్రాంతాల్లో పోలీసు పహారా మరియు పర్యవేక్షణ నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఎస్పీ గారు పేర్కొన్నారు.

**అత్యవసర హెల్ప్‌లైన్‌లు:**

తిరుపతి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 80999 99977
ఎమర్జెన్సీ నంబర్: 112
తిరుపతి జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్: 0877-2236007

## డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ బ్యాంకర్ల సమావేశం





పుట్టపర్తి **కదిలించే వార్త, నవంబర్ 30 :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : శ్రీ సత్య సాయి జిల్లా స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో.. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ఆర్ఏంలు, బిఎంలు.

## డిసెంబరులో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో విశేష ఉత్సవాలు




తిరుపతి, **కదిలించే వార్త, నవంబర్ 30 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, ఇతర అనుబంధ ఆలయాల్లో డిసెంబరు నెలలో పలు విశేష ఉత్సవాలు జరగనున్నాయి. వాటి వివరాలు..... డిసెంబరు 5, 12, 19, 26వ తేదీల్లో శుక్రవారం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి తిరుచ్చి ఉత్సవం. డిసెంబరు 22న ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6:45 గంటలకు గజవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి. డిసెంబర్ 31న వైకుంఠ ద్వాదశి. శ్రీ బలరామకృష్ణుల ఆలయం: – డిసెంబరు 5న రోహిణి నక్షత్రం – శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామివారి తిరుచ్చి ఉత్సవం. శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయం :– డిసెంబరు 14న హస్తా నక్షత్రం – శ్రీ సూర్య నారాయణ స్వామివారి తిరుచ్చి ఉత్సవం. శ్రీ సుందరాజ స్వామి వారి ఆలయం: – డిసెంబరు 27న ఉత్తరాభాద్ర నక్షత్రం – శ్రీ సుందర రాజ స్వామివారి తిరుచ్చి ఉత్సవం.

**శ్రీ శ్రీనివాస స్వామివారి ఆలయం :**

డిసెంబరు 6, 13, 20, 27వ తేదీల్లో శ్రీ శ్రీనివాస స్వామివారి మూలవర్లకు ఉదయం 8 గంటలకు అభిషేకం.

## అభివృద్ధి చేసే వారి వైపే ప్రజల దృష్టి విద్యావంతులై ఉండాలి.

### స్థానిక ఎన్నికల పై గ్రామాల్లో ప్రజల చర్చ




ఆత్మకూర్/ **కదిలించే వార్త, నవంబర్ 30 :** ఆత్మకూరు మండలం : స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండగా ఆత్మకూరు గ్రామంలో రాజకీయ చర్చలు ఉత్కంఠభరితంగా మారాయి. ఈసారి గ్రామ ప్రజలు తమ అభిప్రాయాన్ని ఇలా వ్యక్తం చేస్తున్నారు. "ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే ఆశావాహులు, అవకాశవాదులు, ఓట్లు కొనాలనుకునే నేతలకు తమ ఓటు వేయం" అని వారు స్పష్టం చేస్తున్నారు. ఐదేళ్ల పాటు ఎక్కడో ఉండి ఇప్పుడు వచ్చి ఆశలు చూపుతారు. అలాంటి నేతలను గెలిపించే రోజులు పోయాయి. మాయ మాటలు కాదు పని చేయగల విద్యావంతులైన నాయకులే కావాలి అని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎక్కడో ఉండి ఇప్పుడు వచ్చి పోటీ చేస్తే ఎలా? గ్రామంలో ఉండని వారు, గ్రామ సమస్యలు తెలియని వారు ఎలా సేవ చేస్తారు?" అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామం అభివృద్ధి కోసం కష్టపడ్డ, వారు సమస్యలను అర్థం చేసుకున్న, అందరికీ అందుబాటులో ఉన్న వారినే ఈసారి అవకాశం ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడో ఉద్యోగం, వ్యాపారం చేస్తూ%ొ% గ్రామాన్ని పట్టించుకోకుండా ఉండి ఇప్పుడు వచ్చి ఓట్లు అడిగితే ఎలా? డబ్బులు పెట్టేవాళ్లు కాదు సేవ చేసేవాళ్లే కావాలి" అని స్పష్టం చేస్తున్నారు.గ్రామ ప్రజల్లో పెరుగుతున్న ఈ చైతన్యం రాబోయే ఎన్నికల ఫలితాల్లో కీలక పాత్ర పోషించనుంది. ఇంకా ఆత్మకూరు కు క్రీడా మైదానం, మార్కెట్ సమస్యలు ఉన్నాయి. వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

## టీటీడీకి రూ.50 లక్షలు విరాళం



తిరుమల, **కదిలించే వార్త, నవంబర్ 30 :** ముంబైకు చెందిన జీన్ బొమ్మాన్జీ దుబాష్ ఛారిటీ ట్రస్టు టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి ఆదివారం రూ.50 లక్షలు విరాళం అందించింది ఈ మేరకు ఆ ట్రస్టు సీఎఫ్ఓ శ్రీ చంద్రశేఖర్ కృష్ణమూర్తి శ్రీవారి ఆలయంలోని రంగ నాయక మండపంలో ఆలయ అధికారులకు విరాళం డీడీని అందజేశారు.

## దిత్వా తుఫాన్ వల్లప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డిఎస్పి మురళి నాయక్ సూచనలు



పులివెందుల **కదిలించే వార్త, నవంబర్ 30 :** దిత్వా తుఫాన్ వల్ల రానున్న 2 లేదా 3 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటం కోసం.లికడప జిల్లా ఎస్పీ "షెల్కే నచికెట్ విశ్వనాథ్, ఐపీఎస్"లిఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం ప్రజలకు డి.ఎస్.పి మురళి నాయక్ సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ భారీ వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివివరించార


1.అత్యవసర అవసరములు లేకుండా బయటకు వెళ్లకండి.

2.నీటితోనిండినరహదారులు, వంతెనలు దాటేందుకు ప్రయత్నించవద్దు.

3.విద్యుత్తీగలు,పోల్‌లు తాకరాదుబీ వాటికి దగ్గరగా కూడా వెళ్లవద్దు.

4.ఇళ్లచుట్టుపక్కలనీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ సదుపాయాలను శుభ్రం చేసుకోండి.

5.చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడండి. 6. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించి, వాటిని పాటించాలని సూచిస్తూ పులివెందుల పోలీసులు ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించవలసిందిగా కోరడమైనది. భారీవర్షాలకు సంబంధించి ఏవైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే ఈ క్రింద తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లకు లేదా డయల్ 112 కు గాని ఫోన్ ద్వారా తెలియ జేయాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ సూచించారు.




Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar, Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710